ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152
షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

PL.NO.IR/RNP/SV/26/2026
సంపుటి : 03 సంచిక : 186
మంగళవారం 14 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

# పోలవరం పూర్తికి డెడ్‌లైన్ ఫిక్స్



**2027 మార్చికి జాతికి అంకితం చేస్తామన్న సీఎం చంద్రబాబు**

**పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు**

**గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో డయాఫ్రామ్ వాల్ దెబ్బతిన్నదని, పనులు కుంటుపడ్డాయని విమర్శ**

**సెప్టెంబర్ 1న వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రారంభిస్తామని స్పష్టం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 13)**

ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, అనంతరం అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, ప్రభుత్వ లక్ష్యాలను ఆయన వెల్లడించారు. 2026 ఆగస్టు 14న, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒకరోజు ముందు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేసి చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుడతామని కీలక ప్రకటన చేశారు. అక్కడ తాను స్వయంగా జలహారతి ఇచ్చి గోదావరి జలాలకు స్వాగతం పలుకుతానని తెలిపారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో

## ‘హిందూ రాష్ట్రం’ అంటూ బాబా రాందేవ్ వ్యాఖ్యలు.. విపక్షాల ఆగ్రహం

హిందూ రాష్ట్రం అనే భావనకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్న రాందేవ్

భారతీయులందరి పూర్వీకులు సనాతన హిందువులేనని వ్యాఖ్య

రాందేవ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్, ఎంఐఎం, సమాజ్‌వాదీ పార్టీల తీవ్ర అభ్యంతరం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 13)**

ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమేనని విపక్ష నేతల విమర్శ మతపరమైన విభజనను వ్యతిరేకిస్తున్నామన్న ముస్లిం మత పెద్దలుయోగా గురువు బాబా రాందేవ్ చేసిన “హిందూ రాష్ట్రం” వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ, మతపరమైన చర్చలకు దారితీశాయి. భారతీయులందరి పూర్వీకులు ఒక్కరేనని, అందువల్ల హిందూ రాష్ట్రం అనే భావన పట్ల మైనారిటీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై విపక్ష నేతలు, మత పెద్దల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న బాబా రాందేవ్, 2009లో తాను ఇస్లామిక్ దేవ్‌బంద్‌ను సందర్శించిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. “మన మతాలు వేరు కావచ్చు, కానీ మనందరి పూర్వీకులు సనాతన హిందూ ఆర్య-వైదికులే. అందుకే హిందూ రాష్ట్రం అనే ఆలోచన పట్ల ఎవరూ భయపడాల్సిన పనిలేదు. భారతదేశంలో ముస్లింలు, క్రైస్తవులకు ఎలాంటి ముప్పు ఉండదు” అని ఆయన భరోసా ఇచ్చారు. తమ మత విశ్వాసాలను అనుసరిస్తూనే, పూర్వీకుల సంప్రదాయాలను గౌరవించాలని ఆయన సూచించారు.రాందేవ్ వ్యాఖ్యలపై విపక్షాలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి. అందరి మూలాలు ఒక్కటే అయినప్పుడు, సమాజంలో ఎందుకు విభజన సృష్టిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ ప్రశ్నించారు. ▶ మిగతా 2లో

## ఇక హార్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం.. కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్



హార్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నామన్న ట్రంప్

ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ డ్రోన్లు పంపుతోందని ఆరోపణ

ఇరాన్‌పై రాత్రి సైనిక దాడులు చేశామని వెల్లడి

జలసంధి భద్రతకు ఇతర దేశాలు డబ్బు చెల్లించాలని డిమాండ్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 13)**

అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హార్మూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక ▶ 2లో

## పవన్ శారీరక నొప్పి కంటే తీవ్రమైన ఎన్నో భారాలను మోశారు

పవన్ కళ్యాణ్ కుడి భుజానికి శస్త్రచికిత్స

కోలుకుంటున్న ఏపీ డిప్యూటీ సీఎం

ఈ సందర్భంగా సతీమణి అన్నా కొణిదెల భావోద్వేగ సందేశం

భరించలేని స్థాయికి చేరుకుంటేనే పవన్ బాధను బయటపెడతారని వ్యాఖ్య

ఆయన్ను జాగ్రత్తగా చూసుకోవడమే తన పని అని వెల్లడి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 13)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్‌కు ఇటీవల కుడి భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ఆయన అర్ధాంగి అన్నా కొణిదెల భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. “పవన్ తన జీవితంలో శారీరక నొప్పి కంటే తీవ్రమైన ఎన్నో భారాలను మోశారు. ఎంతటి కష్టమైనా ఫిర్యాదు చేయని ఆయన, నొప్పి భరించలేని స్థాయికి చేరుకున్నప్పుడు మాత్రమే తన బాధను బయటపెడతారు” అని ఆమె భావోద్వేగంగా తెలిపారు. ముంబైలోని ఆసుపత్రిలో పవన్ కళ్యాణ్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు పరామర్శించిన ఫొటోను అన్నా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం తన దృష్టంతా పవన్ ఆరోగ్యంపైనే ఉందని తెలిపారు. “ఇప్పుడు నా పని ఒక్కటే.. ఆయన్ను జాగ్రత్తగా చూసుకోవడం. ఆయన సురక్షితంగా ఉన్నారనే నమ్మకం కల్పించడం. ▶ 2లో

## ‘ఆప్’ దేశవ్యాప్త సంతకాల ఉద్యమం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 13)**

అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీకి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. దిల్లీలో ఆదివారం ఏర్పాటు చేసిన సుందరకాండ



పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఈ పిలుపునిచ్చారు. అయోధ్య విరాళాల చోరీ వ్యవహారంలో నిందితులను శిక్షించాలని కోరుతూ హనుమంతుడిని ప్రార్థించాలని ‘ఎక్స్’ వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ▶ 2లో



## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు...

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 13)**

ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరుతో దొంగ నాటకాలు ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారుల కడుపు కొట్టి, వారి నోటికాడి కూడు లాక్కున్న జగన్ రెడ్డి.. ఇప్పుడు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.విశాఖపట్నం సముద్ర తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించిందని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన మత్స్యకారుడు చిన్నా అందించిన సమాచారంతో 72 గంటల పాటు గాలించినా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదన్నారు.

కోస్ట్ గార్డ్, త్రీ-మెన్ కమిటీ నివేదికల ఆధారంగా వారు మరణించినట్లు నిర్ధారించి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఇలాంటి దురదృష్టకర ఘటనను ▶ మిగతా 2లో

## ఇరాన్ హిట్‌లిస్ట్‌లో.. ట్రంప్, నెతన్యాహు, మెలోనీ



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, జూలై 13)**

పశ్చిమాసియాలో యుద్ధం ఆగినట్టే కనిపించినా.. ఇటీవల మళ్లీ ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్, అమెరికా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ▶ 2లో

## బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత :మంత్రి డీఎస్‌బీవీ స్వామి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 13)**

ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంత్రులు డీఎస్‌బీవీ స్వామి, సవిత పర్యటించారు. రూ.60 లక్షలతో నిర్మించిన ఎస్టీ కాలనీ అప్రోచ్ రోడ్డును ప్రారంభించారు. జ్యోతిబాపూలే బాలికల పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి డీఎస్‌బీవీ స్వామి మాట్లాడారు. బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

**మొదటిపేజీ తరువాయి**

## ‘హిందూ రాష్ట్రం’ అంటూ బాబా రాందేవ్ వ్యాఖ్యలు.. విపక్షాల ఆగ్రహం

భారత రాజ్యాంగం ప్రకారం దేశం లౌకిక రాజ్యమని, దానిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మజ్లిస్ పార్టీ అధికార ప్రతినిధి వారిస్ పఠాన్ హితవు పలికారు. దేశంలోని ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీజేపీ ఇటువంటి వ్యాఖ్యలను ప్రోత్సహిస్తోందని సమాజ్‌వాదీ పార్టీ నేత ఫక్రుల్ హసన్ చాంద్ ఆరోపించారు.మరోవైపు, పలువురు ముస్లిం మత పెద్దలు సైతం ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. దేశంలో మత సామరస్యాన్ని దెబ్బతీసేలా, సమాజాన్ని విడదీసేలా మాట్లాడటం ఎంతమాత్రం సమంజసం కాదని వారు అభిప్రాయపడ్డారు.

## పవన్ శారీరక నొప్పి కంటే తీవ్రమైన ఎన్నో భారాలను మోశారు

ఒక్కో రోజు ముందుకు సాగుతూ ఆయన పూర్తిగా కోలుకుంటారు” అని ఆమె భావోద్వేగంగా రాశారు.

జులై 11న పవన్ కల్యాణ్‌కు ముంబైలోని ఆసుపత్రిలో కుడి భుజానికి ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్స నిర్వహించారు. రోటేటర్ కఫ్‌లోని సుప్రాస్పినేటస్, ఇన్‌ఫ్రాస్పినేటస్ టెండన్లకు తీవ్ర గాయం కావడంతో పాటు భుజం ఎముకలో ఫ్రాక్చర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ దిన్‌షా పార్డీవాలా నేతృత్వంలో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైందని ఆసుపత్రి ప్రకటించింది.

ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఆరోగ్యంగా కోలుకుంటున్నారని, కొంత విశ్రాంతి అనంతరం ప్రత్యేక రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వైద్యులు తెలిపారు. సుమారు నాలుగు నెలల్లో భుజం పూర్తిస్థాయిలో కోలుకునే అవకాశం ఉందని ఆరోగ్య బులెటిన్‌లో పేర్కొన్నారు.

## ఇరాన్ హిట్‌లిస్ట్‌లో.. ట్రంప్, నెతన్యాహూ, మెలోనీ

ఈ క్రమంలోనే హర్మూజ్‌లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఐఆర్‌జీసీ దాడులు చేయడం తాజా ఉద్రిక్తతలకు మరింత ఆజ్యంపోసింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని స్థానిక మీడియా.. 13 మంది విదేశీ నేతల పేర్లతో ఉన్న రివేంజ్ లిస్ట్‌ను ప్రచురించడం గమనార్హం. ఆ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సహా పలువురు ఐరోపా నేతల పేర్లు ఉన్నాయి.ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో నాటి సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. బాధ్యులైన వారు పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది తమ దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అని.. దానిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రతీకార జాబితా బయటకు రావడం చర్చనీయాంశమైంది.

**యూఎస్ బేస్‌లపై ఇరాన్ దాడులు..**

ఇదిలా ఉండగా.. ఇరాన్ వ్యాప్తంగా పదుల సంఖ్యలో లక్ష్యాలపై తాము దాడి చేశామని, వాటిలో క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, మందుగుండు సామగ్రి డంప్‌లు, కమ్యూనికేషన్ సాధనాలు, చిన్న బోట్ల వంటివి ఉన్నాయని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అనంతరం గల్ఫ్‌లోని పలు దేశాల్లో సైరన్లు వినిపించాయి. బహ్రెయిన్, కువైట్, ఖతార్, జోర్డాన్, ఒమన్‌లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తాజాగా ఇరాన్ ప్రకటించింది. బహ్రెయిన్‌లోని అమెరికా డ్రోన్ ఫ్లీట్, రెండు క్షిపణి లాంచర్లు, క్షిపణులను నిల్వ చేసిన గిడ్డంగులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అగ్రరాజ్యం చేస్తోన్న దాడులతో పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఇంతకాలంగా జరిగిన దౌత్యచర్చలు నిరుపయోగంగా మారాయని టెహ్రాన్ దుయ్యబట్టింది. అమెరికా వల్లే హర్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి అంతరాయం ఏర్పడిందని ఆరోపించింది.

## ‘ఆప్’ దేశవ్యాప్త సంతకాల ఉద్యమం

ఈ కార్యక్రమాన్ని భాజపా విమర్శించింది. ఇదొక రాజకీయ గిమ్మిక్కుగా అభివర్ణించింది.

అయోధ్య అంశంపై ప్రధాని మోదీ మౌనం వీడాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రధానిని జవాబుదారీని చేసేవరకు విశ్రమించబోమని స్పష్టంచేసింది.

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు...

కూడా జగన్ రాజకీయం చేస్తున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. “ప్రభుత్వం బాధితులకు కొండంత ధైర్యాన్నిస్తే.. మీరు శవ రాజకీయాలు చేయడానికి వెళ్తున్నారా?” అని ప్రశ్నించారు.

గతంలో వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు కాలి బూడిదైతే కనీసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి ఆదుకుందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు అండగా నిలుస్తోందని రవీంద్ర వివరించారు. వేట నిషేధ భృతిని ఏకంగా రూ. 20,000కి పెంచి, రూ. 258 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారుల చెరువుల హక్కులను కాలరాసేందుకు జగన్ తెచ్చిన దుర్మార్గపు జీవో నెం. 217ను రద్దు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

గతంలో హుద్‌హుద్ తుపాను సమయంలో చంద్రబాబు దెబ్బతిన్న బోట్లకు రూ. 6 లక్షల చొప్పున సాయం అందించారని, వేలమంది ఆక్వా రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. మత్స్యకారుల రక్షణ కోసం 4,560 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను ఉచితంగా అందించామని, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు. జువ్వలదిన్నె వంటి చోట్ల కులాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో మత్స్యకారులకు ఏం చేశారో దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## పోలవరం పూర్తికి డెడ్‌లైన్ ఫిక్స్

విమర్శలు గుప్పించారు. 2019 నాటికి 72 శాతం పనులు తాము పూర్తి చేస్తే, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగాయని ఆరోపించారు. ప్రాజెక్టుపై కక్ష సాధింపు, ఏజెన్సీలను మార్చడం, పీపీఏ సూచనలను పెడచెవిన పెట్టడం వంటి చర్యల వల్ల ప్రాజెక్టు భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ముఖ్యంగా, ఎగువ కాఫర్ డ్యామ్‌లో ఖాళీలు వదిలేయడం వల్ల వచ్చిన వరదలకు రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని, దీనిని గుర్తించడంలో గత ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. దీని ఫలితంగా ఇప్పుడు దానికి సమాంతరంగా మరో డయాఫ్రమ్ వాల్‌ను రూ.990 కోట్ల అదనపు వ్యయంతో యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

“ఒకప్పుడు డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నప్పుడు కొన్ని రోజులు నిద్రపట్టలేదు. రాష్ట్ర జీవనాడికి ఏమైపోతుందోనని మథనపడ్డాను. కానీ దేవుడి ఆశీస్సులు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రాజెక్టు మళ్లీ గాడిలో పడింది” అని చంద్రబాబు అన్నారు.

**పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ**

తాము అధికారంలోకి వచ్చాక పనులను వేగవంతం చేశామని, గత రెండేళ్లలో 15% పనులు పూర్తి చేసి మొత్తం పురోగతిని 89 శాతానికి చేర్చామని చంద్రబాబు వివరించారు. ఇప్పటివరకు రూ.7,100 కోట్లు ఖర్చు చేశామని, కేంద్రం నుంచి మరో రూ.3,835 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు.

స్పిల్‌వే, రేడియల్ గేట్లు, కాఫర్ డ్యామ్ పనులు పూర్తయ్యాయని, 50 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా గేట్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని, గ్యాప్–1 48 శాతం, గ్యాప్–2 30 శాతం చొప్పున పూర్తయ్యాయని తెలిపారు. భూసేకరణ 94,152 ఎకరాలు పూర్తయిందని, అక్టోబర్ 26 నాటికి 100 శాతం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**నిర్వాసితులకు అండగా ఉంటాం**

పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వారికి న్యాయం చేయడం తన నైతిక బాధ్యత అని పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు 17,500 నిర్వాసిత కుటుంబాలను తరలించామని, మార్చి 2027 నాటికి పునరావాస ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితుల కోసం 17,118 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, సొంతగా ఇల్లు కట్టుకునే వారికి లేదా ఇంటి స్థలం కొనుక్కునే వారికి అదనంగా రూ.2 లక్షలు అందిస్తున్నామని తెలిపారు.

**రాష్ట్రవ్యాప్త సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి**

పోలవరంతో పాటు రాష్ట్రంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టులపైనా దృష్టి సారించామని చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వచ్చే ఏడాదికి విశాఖపట్నం తాగునీటి కష్టాలు తీరుస్తామని, ఆ తర్వాత వంశధారతో అనుసంధానం చేస్తామని చెప్పారు. ప్రకాశం జిల్లాకు వరప్రదాయిని అయిన వెలుగొండ ప్రాజెక్టు మొదటి టన్నెల్ పనులను పూర్తి చేసి, సెప్టెంబర్ 1న ప్రారంభిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభోత్సవాలు చేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 36 ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేయడానికి నిర్దిష్ట కార్యాచరణ, ప్రారంభోత్సవ తేదీలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టులన్నిటినీ పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూడటమే తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనుల పురోగతిని ఇకపై ప్రతినెలా ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు.

## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం.. కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్

జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు.

ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, “మేం హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు” అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. “నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళ్లు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ–ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి” అని ట్రంప్ తెలిపారు.ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. “మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం” అని వివరించారు.ఇకపై హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. “ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం” అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. “మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి” అని ట్రంప్ స్పష్టం చేశారు.పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

## 20 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 13)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో మండలంలోని పెద్దయాచవరం గ్రామానికి చెందిన 20 వైసీపీ ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమం, దళితులు క్రిస్టియన్ సోదర సోదరీమణులు పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి చూసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఇస్తామని ఇప్పటికైనా చేస్తున్న అభివృద్ధిని చూసి కుల మతాలకతీతంగా తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఇదే గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, పీఎం సూర్య ఘర్ పథకం కింద పార్టీలకతీతంగా పథకాన్ని అమలు చేయాలని ఈ గ్రామంలో పిలుపునిచ్చామని భవిష్యత్తులో పీఎం సూర్య ఘర్ ద్వారా ప్రతి ఇంట్లో ఆదాయం పొందవచ్చునని అన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాలు కూడా కుల మతాలకతీతంగా పార్టీలకు రహితంగా అమలు చేస్తున్నామని ఇదే గ్రామంలో 362 మందికి సామాజిక పెన్షన్లు, 480 కుటుంబాలు “అన్నదాత సుఖీభవ“ పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందని, తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారందరికీ సంవత్సరానికి 14 వేల రూపాయలు ఇస్తున్నామన్నారు. ఇవేకాక రైతులకు పలు సబ్సిడీల ద్వారా పనిముట్లు సరఫరా చేస్తున్నామని అన్నారు. ఇకనైనా భవిష్యత్తులో కష్టపడి పని చేసే వారిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## గురుకుల పాఠశాలలో టీనేజీ ప్రెగ్నెన్సీ పై అవగాహన సదస్సు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ విక్టోరియా రాణి**





(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 13)

కొండేపి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో టీనేజీ ప్రెగ్నెన్సీ మీద ఐసిడిఎస్ కొండేపి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం గురుకుల పాఠశాలలో జరిగిన సదస్సులో మండల తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు మంచి ప్రవర్తన ధైర్యం కలిగి బాలికలు చక్కగా చదువుకోవాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ విక్టోరియా రాణి ప్రసంగిస్తూ టీనేజీ ప్రెగ్నెన్సీ వల్ల శిశు మారణాలు, మాతృ మరణాలు కూడా జరిగే ప్రమాదమందన్నారు. రక్తహీనతకు గురవుతారని తెలిపారు. వయసు తక్కువ ఉన్న తల్లులు శిశువుకి జన్మనివ్వలేరని దాని ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగా కుటుంబం, దేశ భవిష్యత్తు పాడవుతుందన్నారు. గర్భధారణ అనేది చాలా ప్రమాదమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయునులు, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, గురుకుల పాఠశాల బాలికలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష రహిత సమాజం కోసం సామాజిక శంఖారావం జూలై 16 నుంచి రాష్ట్రవ్యాప్త ప్రచారం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)

కుల వివక్ష రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నాడు జి. ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన నగర కమిటీ వర్క్‌షాప్‌లో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురాం మాట్లాడుతూ జూలై 16 నుంచి ఆగస్టు 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు, సెప్టెంబరులో ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని తెలిపారు. దళితులకు స్మశాన భూముల కేటాయింపునకు సంబంధించిన జీఓ నెం.1235 జిల్లాలో అమలు కావడం లేదని, దళితవాడల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, గృహాల కొరత కొనసాగుతోందని పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ మాబు మాట్లాడుతూ భూమిలేని దళిత కుటుంబాలకు సాగుభూములు కేటాయించి, ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భూముల ఆన్‌లైన్ నమోదులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలక వర్గాలు అస్తిత్వ రాజకీయాలతో దళితులను విభజిస్తున్నాయని విమర్శించారు. యువత, మహిళలను కేంద్రంగా చేసుకొని కుల వివక్ష, సామాజిక బహిష్కరణ, భూమి, ఉపాధి, విద్య, వైద్యం తదితర సమస్యలపై సర్వే నిర్వహించి, ప్రజలను ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో సీఐటీయూ నగర కన్వీనర్ టి మహేష్, కో కన్వీనర్ బివి రావు, జి శ్రీనివాసులు, టి శ్రీనివాసులు, ఆవాజ్ నాయకుడు సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీనివాసరావు, డీవైఎఫ్ఐ నాయకుడు మోహన్, మహిళా సంఘం నాయకులు అమీర్ ఉన్నిసా, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

14.07.26 మంగళవారం


# ఒంగోలు నియోజకవర్గంలో
# 97.76 శాతం సర్ పూర్తి
## చివరి రోజును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**ఒక మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండాలి**
**ఒకే ఓటు అనేక చోట్ల ఉంటే జైలు శిక్ష, జరిమానా తప్పదు**
**సర్‌తో దొంగ ఓట్లకు స్వస్తి చెప్తాం**
**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు**
**పొగాకు రైతులను తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటుంది**
**మీడియా సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 13)**
ఒంగోలు నియోజకవర్గంలో సోమవారం నాటికి సర్ ప్రక్రియ 97.76% పూర్తయిందని, చివరి రోజు అయిన జులై 14వ తేదీన పూర్తి చేయాలని, అందుకు ప్రజలు సహకరించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దామచర్ల మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా సర్ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. 2002లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇంటింటికి తిరిగి ఓట్ల జాబితాను తయారు చేసిందని, తిరిగి 2026 లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ప్రక్రియను ముందుకు తెచ్చింది అన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరు ఓటర్ లిస్టులో ఉన్న అందరి ఓట్లు ఉన్నాయో లేవో, ఒకే డోర్ నెంబర్ లో ఉన్న వ్యక్తుల అందరి పేర్లు ఉన్నాయో లేవో, మృతి చెందిన వారి పేర్లు తొలగించబడ్డాయో లేదో సరి చూసుకోవాలన్నారు. అధికారులకు వివరాలు చెప్పాలన్నారు. ఇంటి అడ్రస్సులు, నివాసాలు మారిన వాడు వెంటనే తమ వివరాలు చెప్పాలని పేర్కొన్నారు. ఒక వ్యక్తికి, ఒకే ఓటు ఉండాలన్నారు. పలుచోట్ల ఉంటే అది ఆధారాలతో నిరూపితమైతే ఆ వ్యక్తికి జైలు శిక్ష తో పాటుగా, జరిమానా కూడా విధించే అవకాశం ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు. గత ఎన్నికల సమయంలో, అడ్రస్ లో మారిన వారు, చనిపోయిన వారి ఓట్లతో దొంగ ఓట్లకు ఎక్కువ ఆస్కారం వచ్చిందన్నారు. దీనిపై తాము ఎంతో పోరాడాల్సి వచ్చింది అన్నారు. చివరి రోజైనా 14వ తేదీన ప్రజలు బి ఎల్ ఓ లకు సహకరించి ఒంగోలు నియోజక వర్గంలో 100% సర్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈనెల 21వ తేదీన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ వస్తుందని, అలాగే సెప్టెంబర్ 22వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్టు వస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఫైనల్ ఓటర్ లిస్టులో తమ పేర్లు ఉండేలా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లాలో పొగాకు రైతుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని రెండు పర్యాయాలు బోర్డు అధికారులు పొగాకు వ్యాపారులు ప్రజాప్రతినితో కలిపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారని అన్నారు. 200 రూపాయలు తగ్గకుండా కేజీ పొగాకు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చారని బోర్డు అధికారులు పొగాకు వ్యాపారు తో చర్చలు జరిపి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అయితే కొంతమంది వామపక్ష పార్టీలు ప్రతిపక్ష పార్టీ రైతులను రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారని రైతులు అలాంటి వారు మాట నమ్మవద్దని ఏదైనా రైతుకు మేలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన తెలిపారు. నల్ల బర్లి పొగాకు (తరువాయి 4లో...)

# జిల్లాలో గేమ్ చేంజర్...!
## 'జలధార-జల హారతి' పనుల పై సీఎంకు వివరించిన కలెక్టర్ రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 13)**
జలధార – జలహారతి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు తాగు, సాగునీటిపరంగా జిల్లా స్వరూపాన్ని అద్భుతంగా మార్చబోతున్నట్లు కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా జలధార–జల హారతి పనులు చూపనున్న ప్రభావంపై ఆయన ఆరా తీశారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 396 చెరువులు ఉన్నాయన్నారు. వీటిలో 107 కాస్కేడ్స్ (గొలుసుకట్లు) ద్వారా 233 చెరువులను అనుసంధానం చేసామన్నారు. వీటిలో 9 టీఎంసీల వరకు నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రస్తుతం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉంటున్నట్లు చెప్పారు. ' జలధార – జల హారతి ' కార్యక్రమం కింద పూడికతీత పనులు చేపట్టి అనుసంధానం చేయటం ద్వారా వర్షాలు వస్తే ఈ చెరువులలో అదనంగా 6 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం కలిగిందన్నారు. వరద నీరు వచ్చినప్పుడు ఒంగోలు బ్రాంచ్ కెనాల్ నుంచి ముసి నదిలోకి నీటిని తీసుకునేలా కూడా అనుసంధానం చేసినట్లు చెప్పారు. తద్వారా మూడు నియోజకవర్గాలకు సమృద్ధిగా నీటిని ఇవ్వగలిగే అవకాశం లభించిందన్నారు. అదేవిధంగా నీటి ఎద్దడి ఉండే (తరువాయి 4లో...)



# పాత సింగరాయకొండలో రూ.68 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన మంత్రులు ఎస్.సవిత, డోలా బాల వీరాంజనేయస్వామి

**రూ.12 లక్షలతో ఎస్టీ కాలనీ మంచినీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన**
**రూ.45 కోట్లతో సింగరాయకొండకు బీసీ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు**
**మంత్రి సవిత**
**అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు**
**మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**





**(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 13)**
కొండేపి నియోజకవర్గం, పాత సింగరాయకొండలో రూ.68 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భ ంగా రూ. 12 లక్షల అంచనా వ్యయంతో ఎస్టీ కాలనీకి మంచినీటి పైపు లైన్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా (తరువాయి 4లో...)



# జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పై సమీక్షా సమావేశం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)**
మార్కాపురం జిల్లా సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ అధ్యక్షతన సోమవారం జిల్లాలోని సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత జారీ చేసిన ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**నాణ్యమైన భోజనం, నీరు :** ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, వేడి వేడి మరియు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి. తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలి. అలాగే, ప్రతి విద్యార్థికి ఆర్.ఓ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలి. (తరువాయి 4లో...)

# ఒంగోలులో కలకలం లేపిన క్షుద్రపూజలు
## ఓ పసిప్రాణం బలి






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)**
ప్రకాశం జిల్లా ఒంగోలులోని గోపాల్ నగర్‌లో ఓ దారుణమైన ఘటన సోమవారం రాత్రి వెలుగు చూసింది. ఒక పసి ప్రాణాన్ని బలితీసుకున్న ఉదంతం స్థానికంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే నగరంలోని గోపాల్ నగర్ ఎక్స్‌టెన్షన్ ఒకటో లైన్ లో కటారి కిరణ్, లత లకు చక్రవర్తి అనే ఐదు సంవత్సరాల వయస్సు గల అంగవైకల్యం కల్గిన కుమారుడు ఉన్నాడు. అంగవైకల్యాన్ని తగ్గిస్తానని ఓ మంత్రగత్తె చెప్పడంతో ఆమెను తీసుకు వచ్చి పూజలు చేసే క్రమంలో చక్రవర్తి చనిపోయాడు. దీంతో ఆ బాలుడుని తిరిగి బతికిస్తానని చెప్పి మరల మూడు రోజులు పూజలు నిర్వహించాలని, పిల్లవాడిని కట్టేసి చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆ ప్రాంతవాసులు తెలియజేశారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ ఇక్కడ అమ్మవారు పూనుతారని నమ్మించి ఒక మహిళ ఆ బాబుకి నయం చేస్తానని తీసుకొచ్చింది. దాదాపు 20 రోజులుగా సదరు ఇంట్లో ఉంచి బాబు పై ఘోరమైన అఘాయిత్యాలకు పాల్పడిందని గోపాల్ నగరంలోని స్థానికలు మీడియాకు తెలిపారు. బాబు ఏడుపులు, కేకలు బయటకు వినపడకుండా ఉండటానికి ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు పెద్ద పెద్ద శబ్దాలతో పాటలు పెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఆదివారం మధ్యాహ్నం ఆ బాబు బాబాయి సదరు మహిళను బెల్టుతో కొడుతూ బయటకు తీసుకురావడంతో ఈ దారుణం బయటపడింది. పూజారిణి బాబుని కుర్చీకి కట్టేసి, ముఖం పై కుంకుమ చల్లుతూ తీవ్రంగా హింసించి చంపేసిందని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇటువంటి దారుణం మరే బిడ్డకూ రాకూడదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# పాత సింగరాయకొండలో రూ.68 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన మంత్రులు ఎస్.సవిత, డోలా బాల వీరాంజనేయస్వామి



భావించి పనిచేస్తోందని స్పష్టం చేశారు.కొండేపి నియోజకవర్గంలో రూ. 500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 2018 లోనేసింగరాయకొండకు బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను తీసుకువస్తే, గత ప్రభుత్వం దాన్ని నిలిపివేసిందని మండిపడ్డారు. మళ్లీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ విజ్ఞప్తి మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి రూ. 45 కోట్లతో ఈ పాఠశాలను శాంక్షన్ చేశారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద మొత్తంలో పెన్షన్లు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానిదేనన్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 'అన్నదాత సుఖీభవ' కింద పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు.'తల్లికి వందనం' కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తలా రూ.13 వేలు అందిస్తున్నామన్నారు. 'స్త్రీ శక్తి', 'దివ్యాంగ శక్తి' పథకాల ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, ఎస్సీ, ఎస్టీల గృహాలపై సోలార్ సిస్టమ్స్ బిగిస్తున్నామని వివరించారు.?రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, ఎమ్మెల్యేల వరకు నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం పాలనను గాలికి వదిలేస్తే, తాము గ్రామ స్థాయి నుండి వ్యవస్థలను పునరుద్ధరించి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం నిలిపివేసిన సింగరాయకొండ బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌కు ప్రభుత్వం రూ.45 కోట్లు మంజూరు చేసిందని, ఇందులో మొదటి ఫేజ్ కింద రూ.20 కోట్లు విడుదల చేశామని ప్రకటించారు. అదేవిధంగా కనిగిరిలో కూడా రూ.45 కోట్లతో బీసీ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసి, మొదటి ఫేజ్‌లో రూ.20 కోట్లు కేటాయించామన్నారు. నాణ్యమైన విద్య, వసతులతో కూడిన గురుకుల పాఠశాలలను పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు. కొండేపి అభివృద్ధికి శ్రమిస్తున్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి నియోజకవర్గ ప్రజలు తోడుగా ఉండాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యతోనే పేదరికాన్ని దూరం చేయవచ్చనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ప్రజాపక్షపాత ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పరితపిస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూనే, ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగెత్తిస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కచ్చితంగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాల లేదా కాలేజీ ఉండేలా చూడాలని మంత్రి సవితని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పై సమీక్షా సమావేశం



పరిశుభ్రత, ఆరోగ్యం : వంటగది, విద్యార్థుల గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలి. దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట మస్కిటో నెట్లు ఏర్పాటు చేయాలి. ప్రతి నెలా పీహెచ్‌సీ వైద్యులచే విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.

అటెండెన్స్ (హాజరు) : విద్యార్థుల హాజరుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. ప్రతిరోజూ తప్పనిసరిగా బయోమెట్రిక్ ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థుల హాజరును నమోదు చేయాలి. దీనితో పాటు విద్యార్థుల విద్యాభ్యాసంపై నిరంతరం నిఘా ఉంచాలి. మౌలిక సదుపాయాలు: వసతి గృహాల్లో విద్యార్థుల చదువుకు తగిన లైటింగ్ సౌకర్యం కల్పించాలి. పైప్ లీకేజీలు, కొళాయిల మరమ్మతులు వంటి చిన్నపాటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

అధికారుల బాధ్యత : వసతి గృహ సంక్షేమ అధికారులు తప్పనిసరిగా స్థానికంగా ఉంటూ విధులకు హాజరు కావాలి. ప్రతి నెలా తప్పనిసరిగా పేరెంట్స్ కమిటీ మరియు హాస్టల్ అడ్వైజరీ కమిటీ సమావేశాలను నిర్వహించాలి.

విద్యార్థుల ప్రవేశాలు, డ్రాప్ అవుట్స్ : కేటాయించిన సీట్ల భర్తీని పూర్తి చేయాలి. ఇప్పటికే ఉన్న 'రెన్యూవల్' విద్యార్థులందరూ హాస్టల్‌కు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలి. విద్యార్థులు పాఠశాల, కళాశాల మానేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ ఆదేశాల అమలులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారుల పై శాఖాపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎన్ లక్ష్మా నాయక్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు పి శివనాయక్ (కనిగిరి), సిహెచ్ జాన్ ప్రసాద్ (మార్కాపురం), ఎం విజయభాస్కర్‌రావు (గిద్దలూరు), కె తిరపతయ్య (బెస్తవారిపేట), జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో గేమ్ చేంజర్...!




దొనకొండ మండలంలో కూడా పరిస్థితిని మార్చేలా రెండు కాస్కేడ్స్ ద్వారా 11 చెరువులను అనుసంధానం చేసినట్లు తెలిపారు. వీటిలోని రెండు ప్రధాన చెరువుల పూడికతీత పనులలో స్థానిక ప్రజలు, రైతులు ఉద్యమ స్ఫూర్తితో ట్రాక్టర్లు తీసుకువచ్చి పాల్గొన్నట్లు కలెక్టర్ చెప్పారు. దొనకొండ ప్రాంతంలో గుండ్లకమ్మ కాలువలను కూడా క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో కొన్ని స్ట్రక్చర్స్ నిర్మించడం ద్వారా భూగర్భ నీటిమట్టం పెరిగి పరిసర గ్రామాలలో నీటి లభ్యత గణనీయంగా మెరుగవుతుందన్నారు. కాగా, జిల్లాలో చేపట్టిన ఈ పనుల తీరును ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పి డి జోసఫ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఈఈ శివరాం ప్రసాద్, భూగర్భజల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఒంగోలు నియోజకవర్గంలో 97.76 శాతం సర్ పూర్తి



రైతులను కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆదుకుందని ఆయన గుర్తు చేశారు అందువలన రైతులు సమన్వయంతో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు బండారు మదన్, మాజీ శ్రీశైలం బోర్డు డైరెక్టర్ శ్రీరామ్ మూర్తి, మాజీ ఏఎంసి చైర్మన్ సింగరాజు రాంబాబు, బొడ్డపాటి వెంకట్, పాల్గొన్నారు.

## అంగన్వాడీలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం

### చిన్నారులు, గర్భిణి స్త్రీలు, బాలింత మహిళలకు నాణ్యమైన పౌష్టికాహారం, మెరుగైన సేవలు
### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
### కొండపి ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు ఎలక్ట్రికల్ స్టవ్‌లు పంపిణీ చేసిన మంత్రి స్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 13)

కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. సోమవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన 381 ఎలక్ట్రికల్ స్టవ్‌లు మంత్రి డాక్టర్ స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో మహిళలు, పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందించ డంతో పాటు వాటికి స్వంత భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి సంబంధించిన అనేక సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఎంతో చొరవ చూపుతోంది. గత ప్రభు త్వంలో అంగన్వాడీ సెంటర్లు అత్యంత దయనీయ స్థితిలో ఉండే వి.. సకాలంలో టీచర్లకు జీతాలు చెల్లించే వారు కాదు.. టీచర్లు నానా ఇబ్బందులు పడేవారు..కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లలో టెలివిజన్, ఆర్వో వాటర్, ఆట వస్తువులు, చార్టులు ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇలా అన్ని వసతులు కల్పించినట్టు చెప్పారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చింది కూటమి ప్రభుత్వమని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల తొమ్మిది డిమాండ్లలో చాలా వరకూ నెరవేర్చామన్నారు. క్రమంగా ప్రతీనెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపా రు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం రెండు సార్లు జీతాలు పెంచిందని గుర్తుచేశారు. అంగన్వాడీ సెంటర్లలో తాగునీరు మరుగుదొడ్లకు రూ.86.68 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. గతంలో కేవలం అరకొర జీతాలు ఉండగా కూటమి ప్రభుత్వం టీచర్ల జీతాలు పెంచి అంగన్వాడీ టీచర్ల ఆర్థిక, సంక్షేమాభివృద్ధికి తోడ్పడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని స్పష్టం చేశారు. సుమారు రూ.75 కోట్లతో 5జీ మొబైల్స్ కొనుగోలు చేసి 58,204 మంది టీచర్లకు అందించామని, సెంటర్లలో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతున్నాయని మంత్రి వివరించారు.



## అద్దంకి మెప్మా పై హైకోర్టుకు వెళ్తా కలెక్టర్ పి రాజాబాబును కలిసిన హేబేలు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 13)

పట్టణంలో మెప్మాలో బోగస్ లోన్లు ఆరోపణలపై దర్యాప్తు ఎప్పుడు జరుగుతుందో తెలపాలని జై భీమ్ రావు భారత్ పార్టీ ఇంచార్జ్ హేబెలు సోమవారం కలెక్టర్ రాజబాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. విజిలెన్స్ దర్యాప్తు ఎప్పుడు పూర్తి అవుతుందో తనకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని లేనిపక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తానని ఆయన కలెక్టర్ రాజా బాబుకు తెలియజేశారు. విజిలెన్స్ విచారణ వేగవంతం చేయవలసిన ఆవశ్యకత గురించి కలెక్టర్‌కు స్పష్టంగా వివరించినట్లు హేబెలు తెలియజేశారు. అలాగే బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే సేఫ్టీ ప్రికాషన్స్ ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన చెప్పారు. అదే విధంగా ఓటర్ల జాబితా సవరణలో అర్హులకు జరుగుతున్న నష్టం పై కలెక్టర్‌కు తెలియజేసినట్లు హేబెలు పేర్కొన్నారు.

## కనిగిరిలో స్నేహహస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి
### స్నేహ హస్తం ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 13)

కనిగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రోజున స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేద ప్రజలకు మా వంతు సేవ అందిస్తాం. ఆకలితో ఉన్న పేదవారికి ఆహారం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు వెంకటేశ్వర్లు, కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్డ్స్ సంస్థ అధినేత డాక్టర్ పి రంజన్ బాబు 79వ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 13)

కార్డ్స్ సంస్థ అధినేత స్వర్గీయ డాక్టర్ పుల్లగూర రంజన్ బాబు 79వ జయంతి వేడుకలను సోమవారం మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం మండాది గ్రామంలోని ఎస్సీ కాలనీలో బాలబాట (డి ఓ) డెవలప్మెంట్ ఆర్గనైజర్లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఆయన బర్డే సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బాలబాట ఆర్‌సిఓ పేరుపోగు ప్రసాద్ అధ్యక్ష వహించి మాట్లాడారు. పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని వారు సామాజిక అభివృద్ధి సంస్థ ద్వారా అణగారిన వర్గాలు దళితులు గిరిజనులు యువత, మహిళలు సాధికారత కోసం గ్రామీణ ప్రాంతాలలోనే దళితుల విద్యా చైతన్యం కోసం వారి అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి దాసు, వంకాయలపాటి లాజర్, బాలబాట డివోలు పాల్గొని రంజాన్ బాబుకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలబాట గేయాలు ఆలపించారు. బాలబాట ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలబాట డీఓలకు పెన్నులు పంపిణీ చేశారు.

## పిజిఆర్ఎస్‌కు రెండు అర్జీలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 13)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్‌కు రెండు అర్జీలు వచ్చినట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. సర్వే నిమిత్తం అర్జీలు స్వీకరించినట్లు అయిన తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ కె ధనలక్ష్మి, ఎపిఎం జి పెద్ద సుబ్బారావు, మండల అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత కుటుంబాన్ని ఆదుకున్న నాయకులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 13)
మండలంలోని యేరువారిపల్లి గ్రామానికి చెందిన గొర్రెముచ్చు పెద్ద రామరావు గత నెలలో ఆటోలో ప్రయాణిస్తూ యాక్సిడెంట్‌లో అకాల మరణం చెందాడు. ఆయన కుటుంబానికి కనిగిరి మాల రక్తసంబంధీకులు తమ వంతు సహకారం అందించాలని ఆలోచనతో సోమవారం కూతురు గొర్రె ముచ్చు లక్ష్మి మమత పేరుతో రూ.1,27,000 బాండును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చదలవాడ బాల గురవయ్య, యర్రజాల బాల నారాయణ, కలవకూరి శాంతరాజు, దార్ల సందీప్, పలుకూరి భాస్కర్, స్వర్ణ యానాది, బడుగు జనార్ధన్, జొన్నలగడ్డ చిన వెంకటయ్య, జనమాల సుభాష్, జొన్నలగడ్డ ధర్మేందర్, కొటికల బాలబాదుర్ల, గ్రామస్తులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించటమే లక్ష్యంగా మీ కోసం కార్యక్రమం నిర్వహించిన మార్కాపురం జిల్లా పోలీసులు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 48 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)
జిల్లా ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా పోలీసు అధికారులతో కలిసి సోమవారం మార్కాపురం జిల్లా పోలీసు కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. అందిన ఆయా ఫిర్యాదుల పై సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో ఫిర్యాదుదారుల వివరాలు తెలియజేసి, తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, జవాబుదారీతనంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, మీకోసం ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఓఎస్డీ (అడ్మిన్) ఆదేశించారు. ఫిర్యాదుల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారికి ప్రత్యేక శ్రద్ధతో స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, మార్కాపురం సీఐ అల్తాఫ్ హుస్సేన్, పామూరు సీఐ వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌కు 238 అర్జీలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)
మార్కాపురం కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 238 అర్జీలు వచ్చాయని, వీటిలో రెవిన్యూకు సంబందించి 150, ఇతర సమస్యల పై 88 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ అర్జీల పరిస్కారం లో అధికారులు నిర్లక్ష్యం వీడి పని చేయాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సరిగా దృష్టి సారించడం లేదని ఇది ఏ మాత్రం మంచి పద్దతి కాదన్నారు. అర్జీ దారులు సమస్యల పై పదే పదే పీజీఆర్ఎస్‌కు రావడమే దీనికి ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. ఇప్పటి కైనా అధికారులు పద్దతి మార్చుకొని పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, కంభం ఎస్‌డీసీ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ ఇంచార్జి అధికారి బాలాజీ నాయక్, డీఎంహెచ్‌వో వాణిశ్రీ, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ సయ్యద్ అబ్దుల్ కరీం, లీడ్ బ్యాంక్ మేనేజర్ షాహీర్, మున్సిపల్ కమీషనర్ నారాయణరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యా వికాస్ ట్రస్ట్ ద్వారా విజ్ఞాన పుస్తకాల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 13)
జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పొన్నలూరులో సోమవారం విద్యా వికాస్ ట్రస్ట్ తరపున 8వ తరగతి 9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులకు విజ్ఞాన సంబంధమైన పుస్తకాలను విద్యా వికాస్ ట్రస్ట్ ప్రతినిధులైన కోటేశ్వరరావు, కస్తూరి రంగయ్యలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు జిల్లాల్లో సుమారు 40 పాఠశాలల్లో పుస్తకాల పంపిణీతో పాటు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూతనిస్తూ విద్యా వికాస్ ట్రస్ట్ ఎంతో తోడ్పాటునిస్తుందని, మన పాఠశాలకు కూడా గత నాలుగేళ్ల నుండి మన విద్యార్థులకు చేయూతనిస్తూ, రకరకాల పోటీ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని తెలియజేశారు. అలాగే సంస్థ సెక్రటరీ కోటేశ్వరరావు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే సందేశాన్నిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి మంచి నడవడిక కలిగి చదువుల్లో ప్రతిభ కనబరచాలని, ఆ విధంగా ప్రతిభావంతులైనటువంటి వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో పాఠశాలలకు సహాయం చేస్తున్నామని తెలియజేశారు. కస్తూరి రంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడే స్వభావాన్ని అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విధేయులుగా ఉంటూ చక్కగా చదువుకోవాలని తెలియజేశారు. అనంతరం 8వ తరగతికి సంబంధించిన 6గురికి చీవీమీ బుక్స్, గణిత విజ్ఞానం, మ్యాథమెటికల్ ఫార్ములాస్ కెమిస్ట్రీ ఫార్ములాస్, ఫిజిక్స్ ఫార్ములాస్, 9వ తరగతికి చెందిన 7 మందికి ఎసెన్షియల్ ఇంగ్లీష్ గ్రామర్, మాథ్స్ ఫార్ములాస్, పదవ తరగతికి చెందిన 7మందికి పాలిటెక్నికల్ ఎంట్రన్స్, యోగాసనాలు, సక్సెస్ అఫ్ స్టూడెంట్స్ మొదలగు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే పాఠశాల లైబ్రరీకి 39 విలువైన గ్రంథాలను అందించడం జరిగింది. పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందించిన పుస్తకాల ప్రదాత కేసినేని వెంకటేశ్వర్లు ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం పెదరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యా వికాస్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఓటరు సవరణ ప్రక్రియలో నాలుగో సచివాలయం భేష్

### పోలింగ్ బూత్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏఎంసి చైర్మన్ ఇమాంసా

### నేటితో ముగియనున్న సర్ గడువు

### ఇప్పటికే 90 శాతం పూర్తి

### అదనపు గంటలు శ్రమించి బాధ్యతాయుతంగా పని చేసిన సిబ్బంది పై ప్రశంసల జల్లు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 13)
కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సర్ కార్యక్రమం మంగళవారంతో ముగియనున్న నేపథ్యంలో పొదిలిలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా 4వ సచివాలయం పరిధిలోని 223, 226, 228, 229 నంబర్ గల పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఆయన అక్కడ ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల దరఖాస్తుల పురోగతిని స్వయంగా తనిఖీ చేశారు. సర్ కార్యక్రమం ఎంతవరకు వచ్చిందని ఆయన అక్కడి అధికారులను, సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది చైర్మన్‌కు నివేదిస్తూ, సవరణ ప్రక్రియ ఇప్పటికే 90 శాతం విజయవంతంగా పూర్తయిందని, మిగిలిన భాగాన్ని కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. సచివాలయ సాధారణ విధులు ముగిసినప్పటికీ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో సిబ్బంది అదనపు సమయం కేటాయించి, రాత్రింబవళ్లు ఎంతో కష్టపడి ఈ రికార్డు స్థాయి ప్రగతిని సాధించారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది నిబద్ధతపై మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 4వ సచివాలయం సిబ్బందికి ప్రజాసేవలో ఏ బాధ్యత అప్పగించినా తక్షణమే స్పందిస్తారన్నారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో వీరు ముందుంటారన్నారు. ఓటరు జాబితా సవరణ వంటి కీలకమైన ప్రక్రియలో తమ సొంత సమయాన్ని సైతం త్యాగం చేసి 90 శాతం పనులు పూర్తి చేయడం అత్యంత అభినందనీయమని కొనియాడారు.

## కూటమి అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి బాలినేనితో గుంటక సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి భేటీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)
మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకుడు, ప్రకాశం జిల్లా కీలక నేత బాలినేని శ్రీనివాసరెడ్డిని మార్కాపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, బిజెపి నాయకుడు బిజినెస్ మ్యాన్ (స్టాండర్డ్ ఫ్లోరా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్) చంద్రశేఖర్‌రెడ్డిలు హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువ తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జనసేన పార్టీ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బాలినేనికి కీలక బాధ్యతలను అప్పగించారు. ఈ నేపథ్యంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బాలినేని సూచించినట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బాలినేనిని కలిసిన వారిలో మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి, రాఘవరెడ్డి, సత్య వాసుదేవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధికి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 13)



రాష్ట్రంలోని ఎక్కడలేని విధంగా చిన్నగంజాం మండలంలో దివ్యాంగుల సంక్షేమంకై ప్రతి నెల దివ్యాంగుల



సమాఖ్య సమావేశం నిర్వహిస్తూ వారి అభివృద్ధికి చేస్తున్న కృషికి స్ఫూర్తిదాయకం అని, జిల్లాలో ఇలాగే ప్రతి మండలంలో దివ్యాంగులకు మంచి జరిగేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేలా పిడి దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు బాపట్ల డిఆర్‌డిఏ అధికారి టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఎపిఎమ్ జి పెద్ద సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన దివ్యంగు సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నగంజాం మండలానికి చెందిన ముగ్గురు దివ్యాంగులకు దివ్యాంగులు బైకులు మంజూరు చేయించిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుకు ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎపిఎమ్ పెద సుబ్బారావు మాట్లాడుతూ దివ్యాంగులైన వి వేణు, కె లక్ష్మీనారాయణ, అర్ ప్రణతికి దివ్యాంగ వాహనలు మంజూరు అయినట్లు తెలిపారు. పెద్దగంజాం శ్రీరామ గ్రూపు సభ్యుడు అయిన అంకిరెడ్డికి ఇటీవల ప్రమాదం జరగగా అతని కుటుంబ పోషణ నిమిత్తం రుణం రూపంలో రూ.5వేలు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ అధికారి టి శ్రీనివాసరావు, ఎపిఎం జి పెద్ద సుబ్బారావు, విశ్రాంతమ్మ, వేణు, చిట్టిబాబు, హనుమంతరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనను వ్యతిరేకించే వారి ఓట్లను తొలగించేదే సర్ ప్రక్రియ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)
దేశంలో 1952 నుంచి ఓట్ల మార్పులు, చేర్పులు జరుగుతూ వస్తున్న ప్రక్రియకు, నేటి మోడీ పాలనలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు మౌలికమైన తేడా ఉందని, సర్ ద్వారా 12 సంవత్సరాల మోడీ పాలనలో అసంతృప్తికి గురైన ప్రజలను, ప్రతిపక్ష పార్టీల అనుకూల ఓటర్లను తొలగించడానికి మోడీ ప్రభుత్వం సిద్ధపడిందని మేలుకో ఆంధ్రప్రదేశ్ సంస్థ రాష్ట్ర కోకన్వీనర్ ఎస్ కే సుభాన్ అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) ప్రకాశం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఎస్ భారతి అధ్యక్షత వహించారు.రాష్ట్రంలో ఇప్పటికే 52% మాత్రమే సర్ ప్రక్రియ ద్వారా ఓటర్లను పరిశీలన పూర్తయిందని, రేపటితో గడువు ముగిసే నాటికి 45 శాతం పూర్తయ్యే అవకాశం ఉంది. సర్ ప్రక్రియను ఇంకా కనీసం నెల రోజులు పైగా పొడిగించాల్సిన అవసరం ఉందని ఎస్కే శుభాన్ అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ మాట్లాడుతూ సర్ ప్రక్రియ చాలా గందరగోళంగా ఉందని, ఓటు హక్కుకు పౌరసత్వానికి మధ్య సంబంధం తీసుకురావడం రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు. వలసలు పోయినవారు, గిరిజనులు, మహిళలు, ముస్లింలు సర్ ప్రక్రియ ద్వారా ఓట్లు కోల్పోతున్నారని తెలిపారు. ఇప్పటికి దేశంలో 6 కోట్ల 23 లక్షల మంది ఓట్లు కోల్పోయారన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి ఎస్ సాగర్, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ, రచయిత సూర్య కుమారి, జిల్లా అధ్యక్షులు ఎస్ భారతి, భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు కృష్ణారావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా సహా కార్యదర్శి రావులపల్లి లక్ష్మి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల, సహాయ కార్యదర్శి సీతారావమ్మ, సుజాత, అమ్మాజీ, హనుమంతరావు, దారా సుబ్బారావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, వైవి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి దిశగా అడుగులు

# మ్యాపింగ్ కాని ఓట్లపై ప్రత్యేక దృష్టి

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.15.34 లక్షల చెక్కుల పంపిణీ

## నేతల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూలై 13)**

నియోజకవర్గాన్ని ప్రగతి బాటలో నిలబడడం లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమం పై క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ఏలూరి సమావేశం నిర్వహించారు. సర్ ప్రోగ్రామ్ తుది దశకు చేరుకుందని, మ్యాపింగ్ కాని ఓట్లు ఎందుకు మిగిలిపోయాయో గుర్తించి, వాటిని పూర్తిస్థాయిలో మ్యాపింగ్ చేయించాలని ఆయన నాయకులకు సూచించారు. మ్యాపింగ్ కానివి, శాశ్వతంగా స్థానం మార్చుకున్న ఓట్లు అనే రెండు అంశాలపై జాగ్రత్తగా దృష్టి సారించి పనిచేయాలని స్పష్టం చేశారు.





**పేదలకు వైద్య సాయం...**

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద 10 మందికి రూ.7.80 లక్షలు, ఎల్ఓసి ద్వారా మరో 5 మందికి రూ.7.54 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా అందజేశారు. పేద ప్రజలు అనారోగ్యం బారిన పడి శస్త్రచికిత్సలు చేయించుకున్న సందర్భాల్లో, వారి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పంతో ఈ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఎల్ఓసి ద్వారా 2021 మందికి రూ.18.22 కోట్లు అందించినట్లు వెల్లడించారు.

**వర్షాభావం పై హెచ్చరిక...**

ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావం ఏర్పడే అవకాశం ఉన్నందున, నీటి లభ్యతను బట్టి అనువైన పంటలు వేసుకోవాలని రైతులకు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు.

**రెండేళ్లలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు....**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీ శక్తి, చేనేత కార్మికులకు ఉచిత 200 యూనిట్లు, పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్లు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ వైద్య సేవలు, పేదలకు 5 లక్షల ఇళ్లు, రూ.5కే అన్న క్యాంటీన్ భోజన సదుపాయం వంటి పథకాలతో పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. పల్లెపల్లెగా కార్యక్రమం ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధి, పోలవరం పనుల వేగవంతం, వెలిగొండ-హంద్రీనీవా కాలువల సామర్థ్య విస్తరణ, ఉత్తరాంధ్రలో 11 ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు తగ్గించి, ట్రూ అప్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు, రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు.





**దివంగత కార్యకర్తకు నివాళి...**

పర్చూరు మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త శృతి సురభి ఏడు నెలల క్రితం పాముకాటుతో మృతి చెందిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆమె పార్టీ కోసం అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసిన మంచి వ్యక్తి అని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. భవిష్యత్తులో ఆమె కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# 50 కుటుంబాలు బీజేపీలో చేరిక



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూలై 13)**

మార్కాపురం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో దోర్నాల మండలం కటకానిపల్లె గ్రామంలోని 50 కుటుంబాల వారు బిజెపి నాయకులు వీరారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశ సేవ చేయాలనుకుంటే ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీలో చేరాలన్నారు. భారతీయ జనతా పార్టీ తలుపులు ఎల్లవేళలా తెరిచి ఉంటాయని, ఏ పార్టీలో ఉన్న వారైనా దేశం ఏ పార్టీ చేతుల్లో ఉంటే అభివృద్ధి చెందుతుందో తెలుసుకొని భారతీయ జనతా పార్టీలో చేరాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాల కాశయ్య, వెంకటనారాయణ, బాదరయ్య గౌడ్, అల్లురెడ్డి, లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై అలసత్వం వహిస్తే సహించేది లేదు

**కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఘాటు హెచ్చరిక**
**అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి**
**క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాల్సిందే**
**పొంతనలేని నివేదికలిస్తే చర్యలు తప్పవు**
**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జూలై 13)**

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యంత్రాంగం కదలాలని, బాధితుల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదుకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను గట్టిగా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవనంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. బాధితుల కష్టాలను ఓపికగా విన్న కలెక్టర్, అధికారుల తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో పీజీఆర్ఎస్.. అలసత్వం వద్దు! రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్న పీజీఆర్ఎస్ నిర్వహణలో కడప జిల్లా పనితీరు బాగున్నప్పటికీ.. ఇంకా మెరుగ్గా పనిచేయాలని, ఎక్కడా కాలయాపన జరగకూడదని స్పష్టం చేశారు. అధికారులు తమ పాత పద్ధతులను వీడి, బాధ్యతాయుతంగా స్పందించాలని పిలుపునిచ్చారు.?కలెక్టర్ జారీ చేసిన కీలక ఆదేశాలు ఇవే:?ఆఫీసుల్లో కూర్చుంటే కుదరదు – క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే: అర్జీ రాగానే కార్యాలయాల్లో కూర్చుని నివేదికలు రాయడం కుదరదని, అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి, అర్జీదారులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పొంతనలేని నివేదికలపై హెచ్చరిక: క్షేత్రస్థాయి వాస్తవాలకు, అధికారులు ఇచ్చే నివేదికలకు పొంతన లేకపోతే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూ సమస్యలకు రెవెన్యూ క్లినిక్‌లు: భూములకు సంబంధించిన సమస్యలను ప్రజలు 'రెవెన్యూ క్లినిక్‌ల' ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ప్రజల సంతృప్తే పరమావధి: కేవలం అర్జీని క్లోజ్ చేయడం ముఖ్యం కాదు, ప్రభుత్వం 'పబ్లిక్ సాటిస్ఫాక్షన్' (ప్రజల సంతృప్తి) రేటింగ్‌ను నిరంతరం గమనిస్తోందని, బాధితుడు మనస్ఫూర్తిగా సంతృప్తి చెందినప్పుడే ఆ ఫిర్యాదుకు పూర్తి పరిష్కారం లభించినట్లని స్పష్టం చేశారు. తహసీల్దార్లు, జిల్లా స్థాయి శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ సమాచార లోపాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. ఈ ప్రజాహిత కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సుబ్రహ్మణ్యం, ఇన్‌చార్జి డీపీవో వెంకటసుబ్బయ్య, ఎస్ఎస్ఈ ఏపిసి అనురాధ, డీఆర్‌డీఏ పీడీ జి రాజ్యలక్ష్మి, డీఎస్ఓ రఘురాం, డిఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# మైదుకూరులో విషాదం

# గుర్తుతెలియని వృద్ధుడి మృతి



**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూలై 13)**

మైదుకూరు పట్టణంలో ఆదివారం రాత్రి ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానిక వనిపెంట రోడ్డులోని శ్రీనివాస కళ్యాణమండపం ప్రక్కన ఉన్న ఒక అరుగుపై ఆశ్రయం పొందుతున్న గుర్తుతెలియని వృద్ధుడు (యాచకుడు) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే గత కొంతకాలంగా సదరు వృద్ధుడు (సుమారు 65 సంవత్సరాలు) ఆ ప్రాంతంలోనే యాచిస్తూ, రాత్రి వేళల్లో అక్కడ ఉన్న అరుగుపై పడుకునేవాడు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో అతను చనిపోయి ఉండటాన్ని స్థానికులు గమనించారు. మరణానికి గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. తీవ్రమైన అనారోగ్య సమస్యల వల్లగానీ, లేదా మరేదైనా ఇతర కారణాల వల్లగానీ అతను రాత్రి నిద్రలోనే కన్నుమూసి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. మృతునికి సంబంధించిన పేరు, ఊరు లేదా బంధువుల వివరాలు ఏవీ తెలియరాలేదు? ఈ ఘటన పై మైదుకూరు అర్బన్ పోలీసులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు. మృతి చెందిన వ్యక్తి అనాథ కావడంతో, మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చట్టపరమైన నిబంధనల ప్రకారం మృతదేహాన్ని తదుపరి అంత్యక్రియల నిమిత్తం మైదుకూరు మున్సిపాలిటీ అధికారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఈ నెల 20 నుంచి 31 వరకు దస్తావేజు లేఖరులు పెన్ డౌన్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూలై 13)**

రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖను ప్రైవేటీకరణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.396 అమలుకు వ్యతిరేకంగా దస్తావేజు లేఖరుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు చేపట్టనున్న పెన్ డౌన్ కార్యక్రమం జయప్రదం చేయాలని మార్కాపురం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పీరా కోరారు. సోమవారం సాయంత్రం సంఘం కార్యదర్శి పిన్నిక శివకుమార్ కార్యాలయంలో జరిగిన దస్తావేజు లేఖరులు, సహాయకులు, డిటిపి ఆపరేటర్లు, స్టాంపు వెండర్ల సమావేశంలో అధ్యక్షులు హుస్సేన్ పీరా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రైవేటు భాగస్వామ్యం కల్పిస్తూ జీవో నెం.396 ను ప్రభుత్వం విడుదల చేయడం వలన దస్తావేజు లేఖర్లు, సహాయకులు, స్టాంపు వెండర్లు, డిటిపి ఆపరేటర్లు ఉపాధి కోల్పోవాల్సి వస్తోందన్నారు. జీవో అమలుతో ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. సంఘం ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణను, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జులై 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు చేపట్టిన దస్తావేజు లేఖరుల సమ్మెను జయప్రదం చేయాలని, సమ్మె విషయం అన్ని వర్గాల ప్రజలకు తెలిపే విధంగా సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జాయింట్ కార్యదర్శి బూదాల మోహన్, దస్తావేజు లేఖరులు, సహాయకులు, డిటిపి ఆపరేటర్లు, స్టాంపు వెండర్లు పాల్గొన్నారు.

# పొదిలి శివాలయంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు

**ఆరుద్ర నక్షత్రం, సోమవారం ముహూర్తాన శివయ్య చెంత అన్నా స్వామివారికి అభిషేకాలు**





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 13)**

పట్టణంలోని సుప్రసిద్ధ శైవక్షేత్రం సోమవారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. పరమశివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రంతో పాటు సోమవారం కూడా కలిసి వచ్చిన అత్యంత ప్రశస్తమైన ముహూర్తాన్ని పురస్కరించుకుని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అన్నా రాంబాబుకు అర్చకులు, దేవస్థాన కమిటీ ప్రతినిధులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయ గర్భాలయంలో శివయ్యకు జరిగిన ప్రత్యేక అభిషేక పూజలు, అర్చనల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఈ సందర్భంగా ఆయన స్వామివారిని ప్రార్థించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు అన్నా రాంబాబుకు ఆశీర్వచనాలు అందించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను బహూకరించారు.

# ప్రహరీ మరమ్మతులకు రూ.15 వేల చెక్కు అందజేత



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జులై 13)**

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొత్తపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ, గేట్లు దెబ్బతినడంతో వాటి మరమ్మతుల కోసం పట్టభద్రుల సంఘం రూ.15 వేల చెక్కును అందజేసింది. సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావుకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, పేద, బలహీన వర్గాల విద్యార్థులు అధికంగా చదువుతున్న ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల విద్యార్థులకు పరీక్ష అట్టలు కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రహరీ, గేటు పునరుద్ధరణతో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గుడిమూటి శేఖర్‌బాబు, ఉపాధ్యాయిని సునీత, కుక్కర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారుూర్యక్రమంలో మండల, పట్టణ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రెవిన్యూ మంత్రి ఇలాకాలో మూడేళ్లయిన అమలు కాని ఎస్సీ భూమి కొనుగోలు రుణమాఫీ పథకం

## 311 ఎకరాలు 554 మంది లబ్ధిదారులలో ఒక్కరికి కూడా భూమి అప్పగించని బాపట్ల జిల్లా కలెక్టర్ 22ఏ నుండి తొలగించి ఎస్సీలకు భూమి హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరిన దళిత నాయకులు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 13)

రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఇలాకాలోని బాపట్ల జిల్లాలో ఎస్సీల భూమి కొనుగోలు రుణమాఫీ పథకం అమలు చేయలేదని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం రుణమాఫీ చేసిన 311.79 ఎకరాల భూమి 554 మంది లబ్ధిదారులకు 22ఏ నుండి తొలగించి పాస్ పుస్తకాలు ఇవ్వాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను దళిత నాయకులు మాచవరపు జూలియన్, నీలం నాగేంద్రరావు కోరారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్ వద్ద కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి కారంచేడు గ్రామానికి చెందిన ఎస్సీ కార్పొరేషన్ రుణమాఫీ చేసిన మహిళలకు చీరాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుండి 22ఏ ప్రోహిబిటెడ్ లిస్టు నుంచి లబ్ధిదారుల పేర్లు తొలగించి కారంచేడు ఎమ్మార్వో ద్వారా ఆన్లైన్ చేయించి పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం. 51 ద్వారా రాష్ట్రంలోనే 16 వేల 213.51 ఎకరాల ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం ద్వారా రుణమాఫీ చేసిన భూములను లబ్ధిదారులకు అందించాలని 2023 ఆగస్టు 8న జీవో విడుదల చేసిందన్నారు. అందులో భాగంగా బాపట్ల జిల్లా ఈ పథకాన్ని అమలు చేయకుండా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిత్యం వహిస్తున్న బాపట్ల జిల్లా అగ్రభాగాన ఉందన్నారు. చిన్నగంజాం మండలంలో 5.6 ఎకరాలు 11 మంది, చీరాల మండలంలో 146.19 ఎకరాలు 238 మంది లబ్ధిదారులు, కారంచేడు మండలంలో 15.43 ఎకరాలు 38 మంది లబ్ధిదారులు, ఇంకొల్లు మండలంలో 90.45 ఎకరాలు 167 మంది లబ్ధిదారులు, మార్టూరులో 1.84 ఎకరాలు ఒక లబ్ధిదారుడు, పర్చూరు మండలంలో 52.28 ఎకరాలు 99 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. మొత్తం 311.79 ఎకరాలు 554 మందు లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఎస్సీలకు భూమి హక్కు కలిగించడానికి ఆత్మగౌరవంతో బతకడానికి ప్రభుత్వం రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇచ్చిన భూములను మూడేళ్ల నుండి ఎస్సీలకు దక్కకుండా సబ్ రిజిస్టర్ ఆఫీసులలోనే 22ఏ ప్రొహిబిషన్ లిస్టులో నుండి తొలగించకుండా సబ్ రిజిస్టర్, తహసిల్దార్లు లబ్ధిదారుల నోర్లు కొడుతున్నారన్నారు. జీఓ నెం. 51 అమలు చేయకుండా లబ్ధిదారుల భూములు ఎవరికి లీజుకి ఇచ్చారు. అమ్ముకున్నారా లేదా భూమి మీద ఎవరున్నారు? 1ఏ రికార్డులో ఎవరున్నారు. వెబ్ ల్యాండ్‌లో ఎవరున్నారంటూ కొర్రీ లేస్తున్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చీరాల, పర్చూరు, అద్దంకి మండలాలలోని భూములను జీవో నెంబర్ 51 ప్రకారం మార్ట్‌గేజ్ విడుదల చేసిన 22ఏ నుండి తొలగించడానికి ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ భూములను జీవో నెంబర్ 51 ప్రకారం అమలు చేసి అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దుచేసి లబ్ధిదారులకు ఆన్లైన్ చేయాలని కారంచేడు తహసిల్దార్, చీరాల సబ్ రిజిస్టార్‌కు ఈ సంవత్సరం ఫిబ్రవరి 2న ఆదేశాలు ఇచ్చిన బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తన ఆదేశాలను తానే వక్రీకరిస్తూ మరల ఎస్సీ కార్పొరేషన్‌కు 25 పాయింట్లుతో ఫార్మేట్ ఇవ్వడం వెనక ముఖ్యమంత్రి, లోకేష్ ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తుందన్నారు. జీవో నెంబర్ 51, 2023 లో విడుదల చేస్తే భూముల రేట్లు పెరిగాయని 3 సంవత్సరముల నుండి జీవో అమలు చేయకుండా ఎస్సీ లబ్ధిదారులకు భూమి స్వాధీనం చేయకుండా ప్రస్తుత కలెక్టర్‌తో పాటు గతంలో పనిచేసిన విజయ్ కృష్ణనన్, మురళి అలసత్వం వహించారన్నారు. ఎస్సీల భూమి కొనుగోలు పథకం రుణమాఫీని జీఓ నెం.51ని యధావిధిగా అమలు చేసి ఎస్సీ లబ్ధిదారులకు భూములను స్వాధీనం చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్‌ను నీలం నాగేంద్రరావు, మాచవరపు జూలియన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివి రావు మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవితో పాటు ఏలియా, బాబురావు, బాధిత మహిళలు ఉన్నారు.

## ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రాను కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)



మార్కాపురం జిల్లా ఓఎస్‌డిగా ఇటీవల నియమితులైన నవజ్యోతి మిశ్రా ను మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి



పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మార్కాపురం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. అనంతరం ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టి చేపడతానని తెలిపారు. అన్నా రాంబాబుతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ బాదం వెంకటేశ్వరరెడ్డికి శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 13)

మండల నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బాదం వెంకటేశ్వరరెడ్డిని సోమవారం పలువురు నాయకులు, ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ నాయకులు ముల్లా



షరీఫ్, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ జిలాని, ఉపాధ్యాయులు షేక్ రెహ్మాన్‌లు నూతన ఎంఈఓను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు బాదం వెంకటేశ్వరరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో విద్యావ్యవస్థ బలోపేతానికి ఆయన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## బద్వేల్ టిడిపి ఇంచార్జ్‌గా సూర్యనారాయణరెడ్డి నియామకం సూర్యనారాయణరెడ్డిని ఘనంగా సత్కరించిన జీవీ సుబ్బారెడ్డి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూలై 13)

బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన రథసారథి, ఇంచార్జ్ గా నియమితులైన సూర్యనారాయణరెడ్డికి శుభాకాంక్షలు, అభినందనల ప్రవాహం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బోవిళ్ళవారిపల్లి, చెన్నంపల్లి, తొట్టిగారిపల్లి, కొమ్మరికొట్టాలు గ్రామాలకు చెందిన ముఖ్య కార్యకర్తలతో కలిసి టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ జీవీ సుబ్బారెడ్డి నూతన ఇంచార్జ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువా కప్పి, పూలమాలలతో ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన ఇంచార్జ్ సూర్యనారాయణరెడ్డితో కలిసి జీవీ సుబ్బారెడ్డి, కార్యకర్తలు బద్వేల్ పట్టణంలో ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) అలాగే మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిజివేముల వీరారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో సూర్యనారాయణరెడ్డి ప్రజలకు, పార్టీకి చేసిన నిరంతర సేవలను గుర్తించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ ఇంచార్జ్ మంత్రి మరియు పలువురు నాయకులు ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించడం అత్యంత సంతోషకరమన్నారు. ఇది బద్వేల్ టిడిపి శ్రేణుల్లో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**బద్వేల్‌పై పసుపు జెండా ఎగరవేస్తాం!**

ఎసూర్యనారాయణరెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ రాబోయే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా తామంతా సైనికుల్లా పనిచేస్తామని జీ,వీ సుబ్బారెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోవిళ్ళవారిపల్లి, చెన్నంపల్లి, తొట్టిగారిపల్లి, కొమ్మరికొట్టాలు గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ ఒంగోలు వైద్యుల సత్వర చికిత్సతో యువ విద్యార్థి సందీప్‌కు పునర్జన్మ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)

రెండు కాళ్లు పూర్తిగా కదలకుండా ( సచ్చు బడి) తీవ్ర అస్వస్థతకు గురైన యువ విద్యార్థి సందీప్‌ను అతని తల్లిదండ్రులు శ్రీను మరియు స్వప్న ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్), ఒంగోలుకు తీసుకువచ్చారు. న్యూరో ఫిజీషియన్ డాక్టర్ డి నటరాజ్ వెంటనే విద్యార్థిని పరీక్షించి, పరిస్థితి తీవ్రతను గుర్తించి అత్యవసర చికిత్స ప్రారంభించారు.వెంటనే అవసరమైన ఎంఆర్ఐ, నెర్వ్ కండక్షన్ స్టడీస్, తదితర పరీక్షలను అత్యవసరంగా పూర్తి చేసి, క్లినికల్ లక్షణాల ఆధారంగా నేవమ్ వైరల్ మాయిసైటిస్‌గా గుర్తించి చికిత్స ను ప్రారంభించారు. చికిత్స మొదలైన కొద్ది గంటల్లోనే చికిత్సకు సందీప్ సానుకూలంగా స్పందించి కాళ్లలో కదలికలు తిరిగి రావడం ప్రారంభమైంది.వైద్యుల వివరాల ప్రకారం, ఇదే విద్యార్థికి ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా ఇలాంటి సమస్య రావడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో సుమారు రూ.3.5 లక్షలు ఖర్చు చేసి చికిత్స పొందారు. అనంతరం జూలైలో మళ్లీ అదే సమస్య రావడంతో మరో ప్రైవేట్ ఆసుపత్రిలో పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, కోలుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో వారు జీజీహెచ్ ఒంగోలును ఆశ్రయించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో డా. డి. నటరాజ్ నాయకత్వంలోని వైద్య బృందం అత్యంత వేగంగా స్పందించి అవసరమైన చికిత్సను అందించడంతో సందీప్ ప్రాణాపాయం నుంచి బయటపడి ప్రస్తుతం కోలుకుంటున్నారు. సందీప్ తల్లిదండ్రులు శివ, స్వప్న స్పందిస్తూ తమ బిడ్డ పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, బతికే అవకాశాలు చాలా తక్కువని చెప్పిన సమయంలో జీజీహెచ్‌కు వచ్చాం. డాక్టర్ నటరాజ్ వైద్య బృందం వెంటనే చికిత్స ప్రారంభించి మా బిడ్డకు మళ్లీ నడిచే ఆశను కల్పించారు. చనిపోతాడనే పరిస్థితి నుంచి మా బిడ్డకు రెండో జీవితాన్ని ప్రసాదించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత గొప్ప వైద్య సేవలు అందుతాయని మేము ఊహించలేదు. మా కుటుంబం తరఫున డాక్టర్ నటరాజ్, డాక్టర్ హరి, వైద్య బృందానికి, నర్సింగ్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఏడుకొండలరావు న్యూరో ఫిజీషియన్ డాక్టర్ డి నటరాజ్, న్యూరాలజిస్ట్ డాక్టర్ హరితో పాటు చికిత్సలో భాగస్వాములైన రేడియాలజిస్ట్ డాక్టర్ స్వామి, హౌస్ సర్జన్‌లు, వైద్యులు డాక్టర్ రిద్ధి శర్మ, డాక్టర్ ఆశా, ఎన్‌సీఎస్ టెక్నీషియన్ కరిష్మా, అలాగే సేవలందించిన నర్సింగ్ సిబ్బంది, ఇతర పారామెడికల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. రోగి ప్రాణాలను కాపాడడంలో వైద్యులు, రేడియాలజీ విభాగం, సాంకేతిక సిబ్బంది, నర్సింగ్ బృందం సమన్వయంతో అత్యంత వేగంగా స్పందించి సేవలందించడం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న నాణ్యమైన అత్యవసర వైద్య సేవలకు నిదర్శనమని డాక్టర్ ఏడుకొండలరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవీలత, డాక్టర్ సునీల్ గవాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 53 విడుదల పట్ల హర్షం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)



2003 డిఎస్సి ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేస్తూ జీవో నెంబర్ 53 విడుదల చేయటం పట్ల యుటిఎఫ్ జిల్లా శాఖహర్షం ప్రకటిస్తుందని, యుటిఎఫ్ చేసిన పోరాటాల ఫలితం ఇతర ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సహకారంతో ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. పాత పెన్షన్ లోకి వచ్చిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ యుటిఎఫ్ జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తుందన్నారు. ప్రకాశం జిల్లా కార్యాలయంలో కేక్‌ని కట్ చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులతో ఆనందం పంచుకున్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, జిల్లా సహాధ్యక్షుడు, జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి, సీనియర్ కామ్రేడ్ డి వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, నల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఎస్ కన్వీనర్ ఆర్ నారాయణ, కాట్రగడ్డ నరసింహారావు, ఎన్జీపాడు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ మాలకొండయ్య, బొజ్జ ఆంజనేయులు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు బి సోమ సుందర్ రావు, శంకర్, జి హరిబాబు, టీవీఎస్ సుబ్బారావు, బ్రహ్మయ్య, సిహెచ్ లక్ష్మీనారాయణ, సుబ్బనాచారి, తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో "మీ కోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 80 ఫిర్యాదులు అందాయి. సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ పి శ్రీధర్, పోలీసు అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల నుంచి వ్రాతపూర్వక వినతిపత్రాలు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ సంబంధిత, ఆన్‌లైన్ మోసాలు, భూ వివాదాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించిన పోలీసు అధికారులు, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను విని, సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో మాట్లాడించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మీకోసం కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సత్వరంగా పరిష్కరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ శేషగిరిరావు, కందుకూరు సీఐ అన్వర్‌బాషా, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ యాసిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి పాలనలో జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి
# నేడు మంత్రి నారా లోకేష్ రాక

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 13)**
నేటి నుండి రెండు రోజుల పాటు విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ జిల్లాలో పర్యటించనున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి వెల్లడించారు. ఈ నెల 15న రాష్ట్ర విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా దాల్మియా సిమెంట్ కర్మాగారం రెండవ ప్లాంట్ కు శంఖుస్థాపన చేసుకొనుండటం ఆనందంగా ఉందని భూపేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పారిశ్రామికభివృద్ధిలో ప్రగతి పథంలో వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భూపేష్ రెడ్డి మీడియా తో మాట్లాడారు.. గత 5 సంవత్సరాల వైకాపా పాలనలో జిల్లా అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. జిల్లా అభివృద్ధిని వైకాపా నిర్వీర్యం చేసి పరిశ్రమల స్థాపన చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయిందని తెలిపారు. బ్రాహ్మణి స్టీల్ స్థానంలో ఉక్కు కర్మాగారం నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి శంఖుస్థాపనల పేరుతో జిల్లా ప్రజలను మోసం చేసిన చరిత్ర వైకాపాదేనని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ఈ క్రమంలో అడ్డంకులను తొలగించి జె ఎస్ డబ్ల్యూ ఉక్కు కర్మాగార పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించుకోవడం కూటమి పాలన చిత్తశుద్ధికి నిదర్శనం అని భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. జె ఎస్ డబ్ల్యూ ఉక్కు కర్మాగారం తో పాటు నియోజకవర్గంలో సెయిల్ సోలార్ ప్రాజెక్టును ఇది వరకే నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించామని, ప్రస్తుతం దాల్మియా సిమెంట్ కర్మాగారం రెండవ ప్లాంట్ నిర్మాణ పనులకు శంఖస్తాపన జరుపుకోనుండటం జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తోందని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడ పనులను ప్రారంభించడం తో పాటు, పారిశ్రామిక కారిడార్ గా కొప్పర్తిని తీర్చిదిద్దుతున్నారని వెల్లడించారు. కొప్పర్తిలో షిర్డీ సాయి కంపెనీకి సుమారు 450 ఎకరాలను కేటాయించి పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 5 సంవత్సరాల వైకాపా పాలనలో జిల్లా అభివృద్ధిని విస్మరించి కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేక క్రెడిట్ పొందే డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు. జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వైకాపా కల్లిబొల్లి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని భూపెష్ రెడ్డి పేర్కొన్నారు. 3100 కోట్ల తో నిర్మిస్తున్న దాల్మియా రెండవ ప్లాంట్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలో మంత్రి నారా లోకేష్ రెండు రోజుల పాటు పర్యటన సాగుతుందని వెల్లడించారు. 14 న సాయంత్రం కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని రాత్రికి మైలవరం మండలంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న కర్మలవారిపల్లె వద్ద బస చేస్తారని, 15న ఉదయం దాల్మియా ప్లాంట్ కు శంఖుస్థాపన అనంతరం ప్రొద్దుటూరు లో టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం సాయంత్రం కడప ఎయిర్పోర్ట్ నుండి అమరావతి బయలుదేరి వెళతారని భూపేష్‌రెడ్డి వివరించారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముని శేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జబివుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నజిముద్దీన్, అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, కడప నగర టిడిపి అధ్యక్షులు మన్సుర్ అలీఖాన్, టిడిపి నేతలు నాయబ్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## 15న దాల్మియా రెండవ ప్లాంట్‌కు శంఖస్థాపన టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్‌రెడ్డి




## కోటి జేమ్స్ మరణం దళిత ఉద్యమానికి తీరని లోటు

**(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 13)**
కారంచేడు ఉద్యమ వ్యూహకర్త దళిత ఉద్యమ కిరీట దారి కత్తి పద్మారావు అనుచరుడు కోటి జేమ్స్ మరణం దళిత ఉద్యమానికి తీరని లోటని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు నివాళులర్పించారు. సోమవారం చీరాలలో దళిత ఉద్యమ నేత కోటి జేమ్స్ భౌతిక కాయానికి పలు సంఘాల నాయకులతో కలిసి నీలం నాగేందర్రావు నివాళులర్పించారు. కారంచేడు ఉద్యమంలో ప్రారంభమైన పలువురు నాయకులు వైఎస్ఆర్సిపి, ఎస్సీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, దళిత మహాసభ అధ్యక్షులు మాచవరపు జూలియన్, దళిత



బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, దళిత మహాసభ మహిళా అధ్యక్షురాలు లీల కుమారి, పివి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి అలాగే విజయనగరం కాలనీ నాయకులు దుడ్డు భాస్కరరావు, భగత్ సింగ్, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసయ్య, వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు వాసు మళ్లీ వాసు, తదితరులున్నారు. కంపెనీ వర్కర్‌గా ప్రారంభమై వీడియో నాయకుడిగా, రేడియో నాయకుడిగా ఎదిగిన కోటి జేమ్స్ చీరాల కార్మిక లోకానికి చూపరిచితుడు అన్నారు. 1985 జూలై 17 న కారంచేడు మాదిగలపై జరిగిన అగ్రకుల కమ్మకాండ పై స్పందించి దళిత ఉద్యమ పోరుబాటగా నిలిచిన కత్తి పద్మారావుకు కోటి జేమ్స్ దళిత ఉద్యమ వ్యూహకర్తగా నిలిచాడు అన్నారు. కారంచేడు దళిత ఉద్యమం అగ్రకుల తెలుగుదేశం దాడులతోపాటు పోలీస్ నిర్బంధాలు నాయకుల్ని ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో దళిత ఉద్యమ చాణిక్యుడిగా కత్తి పద్మారావుకు సలహాదారుడిగా కోటి గేమ్స్ ఖ్యాతి గడించారన్నారు. పీపుల్స్ వారు ఉద్యమం దళిత ఉద్యమంపై దాడి చేసిన సందర్భాలలో కూడా దళిత ఉద్యమ కార్యకర్తలని దళిత ఉద్యమాన్ని రక్షించిన దళిత ఉద్యమ చాణక్యుడు కోటి జేమ్స్ అన్నారు. దళిత ఉద్యమ నేత కోటి జేమ్స్ కు నివాళులర్పించిన వారిలో తదితరుద్దల సంఘాల నాయకులు నివాళులర్పించారు.

# టంగుటూరు గురుకుల పాఠశాలలో మంత్రుల ఆకస్మిక తనిఖీ





**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జులై 13)**
విద్యార్థుల తల్లిదండ్రులతో స్వయంగా మాట్లాడిన సవిత, బాల వీరాంజనేయస్వామి టంగుటూరు లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలతో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు పాఠశాలలోని వంటగది, తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులతో ముచ్చటించి, వారికి అందుతున్న విద్యా విధానం, భోజన వసతుల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్డ్ టెలిఫోన్ సదుపాయాన్ని పరిశీలించిన మంత్రులు, స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడారు. పిల్లల చదువు, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆప్యాయంగా సంభాషించారు. గత సంవత్సరం విద్యార్థులు సాధించిన ఉత్తమ ర్యాంకులే ఇక్కడి విద్యా ప్రమాణాలకు నిదర్శనమని మంత్రి సవిత కొనియాడారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ, టంగుటూరు గురుకుల పాఠశాల తక్షణ వసతుల నిమిత్తం రూ. 4 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఇటీవల రూ. 500 కోట్ల సాస్కి నిధులు మంజూరు కాగా, అందులో భాగంగా సింగరాయకొండ బీసీ రెసిడెన్షియల్ భవనానికి రూ. 45 కోట్లు కేటాయించామన్నారు. మొదటి విడత కింద రూ. 20 కోట్లు విడుదలయ్యాయని, త్వరలోనే భూమి పూజ చేస్తామని వెల్లడించారు. విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి తెచ్చిన విప్లవాత్మక మార్పుల ద్వారానే భావితరాలకు బలమైన పునాదులు పడతాయని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కొండేపి నియోజకవర్గానికి రెండు కొత్త బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను (బాలికలకు 1, బాలురకు 1) మంజూరు చేశారని హర్షం వ్యక్తం చేశారు. పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ శాఖలో 3, బీసీ సంక్షేమ శాఖలో 2, గిరిజన సంక్షేమ శాఖలో 1, మైనారిటీ సంక్షేమ శాఖలో 1 చొప్పున విద్యాసంస్థలను అటాచ్ చేస్తున్నట్లు వివరించారు. చదువులో వెనుకబడిన పిల్లలను 'రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్' ద్వారా ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీల్లో ట్రాకింగ్ చేసి, వారికి విద్యా సాధికారత కల్పిస్తామన్నారు. పి 4 (4) వర్గానికి చెందిన వారైనా, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారైనా విద్య ద్వారానే పేదరికాన్ని జయించి ఉన్నత స్థాయికి చేరుకోగలరని, అందుకే ప్రభుత్వం అన్ని సదుపాయాలను కల్పిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అంతకముందు సింగరాయకొండలో బిసి రెసిడెన్షియల్ స్కూల్ కి మంత్రులు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)**
నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామం నుండి పెద్ద యాచవరం గ్రామం వరకు రూ.1.5 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన తారు రోడ్డును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి ఈ ప్రాంత ఓట్లు దండుకుందన్నారు. ఎంతో కాలంగా ఈ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి ఈ రోడ్డును మూలన పడేసారని, కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.1.5 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేసామని తెలిపారు. ఈ మధ్యనే ఇదే గ్రామంలో రూ.50 లక్షలకు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తిచేశామని, రూ.36 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. గ్రామాల అభివృద్ధి ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ఇకనైనా ఎవరు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారో ప్రజల్లో చర్చ జరగాలని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లాతో ఈ ప్రాంత గ్రామ రైతుల భూముల రేట్లు అమాంతం ఎకరా ఐదు లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు చేరిందన్నారు. అది ఒక్క మార్కాపురం జిల్లాతోనే సాధ్యమైందన్నారు. వచ్చే మూడు నెలల కాలంలో 80 తారు రోడ్లను హార్టికల్చర్ హబ్‌లో భాగంగా కొత్తగా వేస్తారని, అది గ్రామాల నుండి గ్రామాలకు, పొలాల నుండి గ్రామాలకు తారు రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. తద్వారా ఈ ప్రాంతం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు, తెలుగుదేశం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయుటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)**
పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం మండలంలో పెద్ద యాచవరం గ్రామంలో నూతనంగా రూ.32 లక్షల రూపాయతో నిర్మించిన పంచాయితీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామం తన సొంత గ్రామం లాంటిదని, ఈ గ్రామానికి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా కొన్ని కోట్ల రూపాయలతో సిసి రోడ్లు ఏర్పాటు చేశానన్నారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ గ్రామ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. తిరిగి ఈ గ్రామానికి అత్యధిక సంఖ్యలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## కళాకారులకు ప్రభుత్వం అండ
## ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)**

జిల్లా రంగభూమీ కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో జిల్లాలో, ఒంగోలు నగరంలోని కళాకారులు,కళా సంస్థల ప్రతినిధులు కళారంగానికి సంబంధించిన అన్ని విభాగముల వారందరమూ కలసి ఒంగోలు లో స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్లో గల స్వర్గీయ బండారు రామారావు, డివి సుబ్బారావు విగ్రహాల వద్ద నుంచి ర్యాలీగా సుమారు 100 మంది కళాకారులు ర్యాలీగా బయలుదేరి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకి జిల్లా కళారంగ సమస్యల మీద వినతి పత్రం సమర్పించగా వారు సానుకూలంగా స్పందించి కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, అతి త్వరలో ఒంగోలులో ఆడిటోరియం నిర్మాణాన్ని చేపట్టబోతున్నామన్నారు. అలాగే కళా రంగానికి సంబంధించిన అన్ని సమస్యలను తన పరిధిలో ఉన్నవి పరిష్కరించి ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి వాటికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. వెనువెంటనే ర్యాలీగా బయలుదేరి ప్రకాశం భవనంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్దకు వెళ్లి కళా రంగ సమస్యల మీద జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించగా వారు సంబంధిత శాఖల వారిని పిలిపించి ఈ కళాకారులు సమస్యలను పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాద్, ధేనువకొండ సుబ్బయ్య సభ్యులు మాకా ఆంజనేయులు, ఏల్చూరి అనంతలక్ష్మి పొదిలి బాల గురవలతో పాటుగా జన చైతన్య నాటక సమాజం శంకర్, గాయనిమణులు తాళ్లూరి శ్రీదేవి, బేబీ రాణి, చల్లా నాగేశ్వరమ్మ గాయకుడు డి రాజేష్, ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ సూదనగుంట వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకుడు రామకృష్ణ, కొత్తపట్నం రత్తయ్య, కీబోర్డు ఆర్టిస్టు జెర్మియా, శ్రీకళా ప్రకాశం నాటక సమాజం అధ్యక్షులు జి వెంకట్రామయ్య, ప్రకాశం జిల్లా పౌరాణిక రంగస్థల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు వాక సంజీవరెడ్డి, ట్రాన్స్ జెండర్స్ రాష్ట్ర అకాడమీ సభ్యురాలు బోను దుర్గ, వాసెపల్లిపాటి వెంకటేశ్వర్లు, స్నేహభారతి నాటక సమాజం అధ్యక్షులు కనమాల రాఘవులు, హార్మోనిస్టులు మంద ప్రేమ్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా
## ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 13)**

కృష్ణబలిజ సామాజిక వర్గానికి చెందిన ఈ పెద్దాయన గ్రామాల్లో తిరుగుతూ చిన్న చిన్న వస్తువులు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు ఇటీవల నోటి క్యాన్సర్ వచ్చింది. ఆపరేషన్ చేయడానికి లక్షలు కావాలన్నారు. చిన్న ఇల్లు తప్ప ఇంకేమీ లేని పేదరికం. పిల్లల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే. సాయం చేసే చేతుల కోసం ఎదురుచూస్తున్న చలపతిరావు పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చలపతిరావు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని కలిసి సార్ మీరే ఎలాగైనా ఆదుకోవాలి అని అడగగానే, తక్షణ వైద్య సహాయం కింద ఎల్ఓసి ద్వారా రూ.3,06,000 మంజూరు చేయించారు. నాగేశ్వరరావు చొరవతో ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చలపతిరావుకు ఆపరేషన్ జరగబోతోంది. త్వరలో క్షేమంగా ఇంటికి చేరుకుంటారు. అక్కడ సిఎం చంద్రబాబు నాయుడు ఇక్కడ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఇద్దరూ చల్లగా ఉండాలని బాధిత కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు - ఏపీ జేఏసీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)**

ఏపీ జేఏసీ అమరావతి, ప్రకాశం జిల్లా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చుపిస్తున్న ప్రభుత్వంకు సోమవారం జరిగిన సమావేశంలో కృతజ్ఞతలు తెలియచేసారు. ఏపీ జేఏసీ అమరావతి ఇచ్చిన డిమాండ్లు పై రెండు రోజులు ప్రభుత్వం చర్చలు జరపడంతో ఉద్యోగులకు ప్రభుత్వం పై నమ్మకం కలిగింది. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు అన్ని ఈనెలలోనే జరపబోవు ఉద్యోగసంఘాలతో సమావేశంలో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తారన్న నమ్మకం ఉద్యోగులకు ఉంది. ఏపిజేఏసి అమరావతి ప్రకాశం జిల్లాకమిటిగత రెండు సంవత్సరాలుగా ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు పరిష్కారం కాకుండా తీవ్ర జాప్యం జరుగుతున్న నేపథ్యంలో, ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం, దానికి అనుగుణంగా ఉద్యోగులను ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు అన్ని జిల్లాల పర్యటన చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ప్రభుత్వం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి ఈ నెల 10,11 తేదిల్లో మంత్రుల కమిటి చర్చలు జరపడాన్ని ఉద్యోగవర్గం తరుపున స్వాగతిస్తున్నామన్నారు. ఏపిజేఏసి అమరావతి ఉద్యమ కార్యాచరణ వరకు వెళ్లకుండా ప్రభుత్వం సకాలంలో స్పందించి సత్వర చర్యలు తీసుకున్నందుకు ఏపీ జేఏసీ అమరావతి పక్షాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కమిటి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఏపిజేఏసి అమరావతి ప్రకాశం జిల్లా కమిటి చైర్మన్ జి ఆంజనేయులు, ఉమెన్ కమిటి చైర్ పర్సన్ ఎన్ జయలక్ష్మి సోమవారం జరిగిన మిడియా సమావేశంలో తెలిపారు. ఉద్యోగులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పై ఏపిజేఏసి



అమరావతి 21 డిమాండ్లతో చేపట్టబోవు పోరాటాల పై ఈ నెల 10, 11 తేదీల్లో రెండు రోజులుగా ఆర్థిక, రెవెన్యూ, ఐఅండ్‌పిఆర్ శాఖామంత్రులు ముగ్గురు హాజరై ఏపీ జేఏసీ అమరావతి నాయకత్వంతో సుదీర్ఘంగా అమరావతి సచివాలయంలో చర్చించడం, ఆ చర్చల్లో ప్రధానంగా ఉద్యోగులు అందరూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పీఆర్సీ కమిషనర్ నియామకం, ఐఆర్ ప్రకటన, డిఏల విడుదల, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ అమలు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు, మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రెండేళ్ల చైల్డ్ కేర్ లీవ్, ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టిసి ద్వారా నిర్వహించడం, మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు ప్రత్యేక సర్వీస్ రూల్స్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు తదితర ప్రధానమైన 21 డిమాండ్లను మంత్రుల దృష్టికి తీసుకుని వెళ్లారని, మా న్యాయమైన 21 డిమాండ్ల పై ప్రభుత్వం రానున్న ఉద్యోగ సంఘాల సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఈ కూటమి ప్రభుత్వం పై ప్రధానంగా ముఖ్యమంత్రి గారిపై నమ్మకం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ముందుకు వచ్చినందున, ఏపీ జేఏసీ అమరావతి నాయకత్వంతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం కూడా అతి త్వరలో జరపడానికి నిర్ణయించినందున, సదరు చర్చలకు ఏపీ జేఏసీ అమరావతి సన్నద్ధం సభలు విఘాతం కలిగించకూడదు అని మా రాష్ట్రనాయకత్వం భావించి 12వ తేదీ శ్రీకాకుళంలో జరుప తలపెట్టిన మొదటి ఉద్యమ సన్నద్ధం సభను తాత్కాలిక వాయిదా వేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ, త్వరలో ఉద్యోగ సంఘాల నేతలతో జరుగబోయే సమావేశంలో అన్ని సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుని ఆశిస్తూ, ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణ గురించి సదరు సమావేశం అనంతరం తుది నిర్ణయాన్ని ప్రకటిస్తామని తెలిపారు. పత్రికా సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి సెక్రటరీ జనరల్ ఎస్ పోలయ్య, మహిళా వింగ్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శ్రీదేవి, హసీనా, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు బి సత్యసాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఊతకొలు శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరిస్ వై ప్రశాంత్ నాయుడు, వెంకటేశ్వరరాజు, డి రాజేష్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# కబాడీపాలెంలో బైక్ దగ్ధం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)**

ఒంగోలులోని కబాడీపాలెంలో సోమవారం రాత్రి సమయంలో కరెంటు స్తంభానికి ఉన్న వైర్లు తగలపడి స్తంభం దగ్గర పార్క్ చేసిన కందుల రాజేష్ అనే వ్యక్తి షైన్ మోటారు బైక్ తగలబడడంతో ఫైర్ సిబ్బంది వచ్చి ఆర్పడం జరిగింది. అయితే ఈ ప్రమాదంలో బైక్ పూర్తిగా దగ్ధమైంది.

# కడప పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి

### రూ.3,478 కోట్లతో దాల్మియా సిమెంట్ లైన్ 2 విస్తరణ
### 15న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన
### ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి, ఎస్పీ నచికేత్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 13)**

వైఎస్ఆర్ కడప జిల్లా పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు పడబోతోంది. జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం చిన్నకొమర్లలోని దాల్మియా సిమెంట్ ప్లాంట్‌లో రూ.3,478 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న 'లైన్--2' విస్తరణ పనులకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 15న రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ ప్రాజెక్టుకు భూమిపూజ, శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి పర్యటన, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌లతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ఏర్పాట్ల పై కలెక్టర్ దిశానిర్దేశం :**

మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్న ప్రాంతం, సభాప్రాంగణం, ఎక్స్‌పీరియన్స్ జోన్, వీఐపీల గ్రీన్ రూమ్స్, డైనింగ్ హాలు పనులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. సభా వేదిక, గ్యాలరీలు, సీటింగ్, పార్కింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణపై సంబంధిత ఇంజినీరింగ్, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్లాంట్ అతిథి గృహంలో విద్యుత్, ఫైర్, మెడికల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా, పరస్పర సహకారంతో మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు జమ్మలమడుగు సమీపంలోని కర్మలవారిపల్లెలో మంత్రి లోకేష్ బస చేసే ప్రాంతాన్ని కూడా అధికారులు సందర్శించారు. ఈ పరిశీలన కార్యక్రమం, సమన్వయ సమావేశంలో స్థానిక యువ నాయకులు భూపేష్‌రెడ్డి, దాల్మియా ప్లాంట్ హెడ్ అర్పన్ కుమార్ పరెక్, సబ్ కలెక్టర్ జాన్ ఇర్విన్, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు ఆర్డీవోలు శిరీష, చిన్నయ్య, చంద్రమోహన్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ భారీ విస్తరణ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో పారిశ్రామిక వృద్ధి మరింత వేగవంతం కావడమే కాకుండా, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.





## ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత గడువు లోగా చట్ట పరిధిలో పరిష్కరించాలి
### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 13)**

జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యల పై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 155 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమానికి విచ్చేసిన వృద్ధులు, దివ్యాంగుల వద్దకే జిల్లా ఎస్పీ వెళ్లి ఫిర్యాదులను స్వీకరించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా తమ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నామన్నారు. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యల పై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటి పై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్ సుధాకర్, డిటిసి డిఎస్పీ అబ్దుల్ కరీం, పలువురు పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగాభవాని పార్వతి సమేత శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో

# ఘనంగా మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్ర విశేష అభిషేకార్చనలు









**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 13)**
మండల కేంద్రమైన తర్లుపాడులో వెలసియున్న శ్రీ గంగాభవాని పార్వతి సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయంలో దేవులపల్లి ఆర్. ఎస్ శర్మ ఆధ్వర్యంలో మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్ర విశేష అభిషేకార్చనలు ఆది, సోమ రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దేవరపల్లి ఆర్ఎస్ శర్మ దేవునికి సంబంధించిన శ్లోకాలైన కరచరణ కృతం వాక్కాయజం కర్మజం వాశ్రవణ నయజం వా మానసం వాపరాధం విహితం విహితం వా సర్వమేతత్ క్షమస్వజయ జయ కరుణాబ్ధే శ్రీ మహాదేవ శంభో అంటూ దేవుని వివిధ రూపాల్లో అంగరంగ వైభవంగా అలంకరించి పూజలు, అభిషేకాలు మొదటి రోజు మాస శివరాత్రి సందర్భంగా ప్రదోష కాల సమయంలో స్వామి వారికి విశేష అభిషేకాలంకరణ అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పూజారి దేవులపల్లి ఆర్.ఎస్ శర్మ, చాంపేయ గౌరార్ధ శరీర కాయైకర్పూర గౌరార్ధ శరీరకాయ నమఃశివాయైచనమఃశివాయ. అను శ్లోకంతో ప్రారంభించి ఘనంగా అలంకరించిన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పూజాలు, అభిషేకార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారిభక్తిని చాటుకున్నారు.

## శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రుల ప్రత్యేక పూజలు





**(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 13)**
పాత సింగరాయకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి వారిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సోమవారం దర్శించుకున్నారు.



ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేద పండితులు మంత్రులకు ఆశీర్వచనాలు అందించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి వారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించటమే లక్ష్యం

### ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 13)**
ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించటమే లక్ష్యంగా మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మార్కాపురం జిల్లా నూతన ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా అన్నారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి. అందిన ఆయా ఫిర్యాదుల పై సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో ఫిర్యాదుదారుల వివరాలు తెలియజేసి, తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, జవాబుదారీతనంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, మీకోసం ఫిర్యాదుల పై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఓఎస్డీ(అడ్మిన్) ఆదేశించారు. ఫిర్యాదుల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారికి ప్రత్యేక శ్రద్ధతో స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, మార్కాపురం సీఐ అల్తాఫ్ హుస్సేన్, పామూరు సీఐ వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

# ‘మీకోసం’ అర్జీల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులు

## ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 13)**
‘మీకోసం’ అర్జీల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన ‘మీకోసం’ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పి వెంకటరమణ, డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, డిపిఓ అనుపమ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి చిరంజీవి , ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 261 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కింద స్థాయి సిబ్బంది ఇచ్చే నివేదికలపై ఆధారపడకుండా జిల్లా స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి ఈ అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మీకోసం అర్జీలకు పరిష్కారం, ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్‌లో సానుకూల ప్రజాభిప్రాయం పెంపు కోసం ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నందున అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో మరింత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. మీకోసం అర్జీలకు సకాలంలో సహేతుక పరిష్కారం చూపాలని ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## రిమ్స్‌లో పర్యటించిన జేసీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)**
సోమవారం ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి రిమ్స్ వైద్యశాలలో పర్యటించి ఇటివల ముళ్ళ పొదల్లో దొరికిన బేబి గురించి, ఆ చిన్నారికి అందుతున్న వైద్యం గురించి వాకబు చేశారు. వైద్యశాల పెడియాట్రిక్స్ డాక్టర్ తిరుపతిరెడ్డి బేబీకి అందిస్తున్న వైద్యం గురించి వివరించారు. పాపకి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ చెప్పారు. ఎప్పటికప్పుడు వైద్యం తాలూకు వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట డాక్టర్ మాధవీలత, సునీల్ గవాస్కర్, పెడియాట్రిక్స్ విభాగం వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## రూ.66 లక్షలతో నాలుగు నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 13)**
గిద్దలూరు పట్టణంలోని 2వ వార్డు, ఆర్టీసి డిపో సమీపంలోని శ్రీనివాస నగర్‌లో రూ.66 లక్షల వ్యయంతో నిర్మించనున్న నాలుగు నూతన సిమెంట్ రోడ్లకు సోమవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిద్దలూరు పట్టణ అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వంటి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి శాలువ, పూలమలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కౌన్సిలర్‌లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కనిగిరి డిపోలో పాంప్లేట్‌లు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 13)**
ఏపీఎస్‌ఆర్టీసీ కనిగిరి డిపోలో 05.15 వైజాగ్ సర్వీస్‌లోని ప్రయాణికులకు పాంప్లెట్స్ పంచడం జరిగింది. ఈ పాంప్లెట్స్‌లో ఏపీఎస్‌ఆర్టీసీ కనిగిరి డిపో వారు అందుబాటులోకి తెచ్చినటువంటి సౌకర్యాలు తెలియజేశారు. బస్ స్టేషన్ పరిశుభ్రత, ప్రయాణికుల సంతృప్తి పట్ల తీసుకుంటున్న కృషి బస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసినటువంటి 6వ ప్లాంట్ వివరాలు, ప్రయాణికులు ఆహ్లాదకరంగా ప్రయాణించుట కోసం ఏర్పాటు చేశారు. నూతన బస్సు సౌకర్యాలు బస్ స్టేషన్‌లో సౌకర్యవంతమైన సీటింగ్, ఫ్యాన్స్, సౌకర్యం, లైటింగ్ సదుపాయాలు మొదలైన అంశాలు, టాయిలెట్స్ వద్ద పురుషులకు వేర్వేరుగా ఏర్పాటు చేసినటువంటి టాయిలెట్ సౌకర్యము వీటన్నిటి గురించి ప్రయాణికులకు వివరించారు.

# కమలాకర్‌రెడ్డికి ఘన నివాళులు





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 13)**
చీమకుర్తిలోని బూచేపల్లి వెంకాయమ్మ-సుబ్బారెడ్డి కళ్యాణ మండపం నందు స్వర్గీయ బూచేపల్లి కమలాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు. తొలుత స్వర్గీయ బూచేపల్లి కమలాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శిబిరంలో వైద్య సేవలు పొందుతున్న ప్రజలను పరామర్శించారు. సమాజ సేవే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.